నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
మంగళవారం | 30 జనవరి 2024 | www.navatelangana.com

ప్రభుత్వ అధికారులు తీరు సరికాదు

కలెక్టర్ కార్యాలయంలో బాధిత కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు ఫిర్యాదు



నవతెలంగాణ జహీరాబాద్

ప్రభుత్వ అధికారులు తీరు సరికాదని ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు అన్నారు. ఎల్గోయి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పక్కన, విద్యుత్ సబ్‌స్టేషన్ వెనకాల స్థానికులు కొందరు ఇండ్లు, రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈ భూమి నీమ్జ్ పరిధిలోకి వస్తుందని ఇటీవల అధికారులు ఆ ఇండ్లు, రేకుల షెడ్లు, ఓ మతానికి చెందిన ప్రార్థనా మందిరం, ఫెన్సింగ్, జెండా దిమ్మెను కూల్చి వేశారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు, సీడీసీ మాజీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, సర్పంచ్ ఓంప్రకాశ్‌పాటిల్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫిర్యాదు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునీత రమేష్,నర్సన్న, సంగమేశ్,అశోక్,లలప్ప,గోపాల్, కయ్యుం, జోగు అంజప్ప, హఫీజ్,ఉప్పరి కృష్ణ, గ్రామ భూ నిర్వాసిత, ఇండ్ల స్థలాలు లేని మహిళలు పాల్గొన్నారు.

పల్లె అమ్మాయి సాఫ్ట్వేర్ ఉద్యోగానికి ఎంపిక

నవతెలంగాణ పట్పల్లి



మండలంలోని పోతులబొగూడ గ్రామానికి చెందిన నిమ్మగారి లక్ష్మి విఠల్ దంపతులకు రెండవ సంతానంగా జన్మించిన శైలజ స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో 2016-17లో టెన్త్‌క్లాస్ చదివింది. బాసర ఐఐటీ సీటు సంపాదించి తన పాఠశాలకే కాకుండా గ్రామానికి పేరు ప్రఖ్యాతలను గడించిపెట్టింది. మళ్లీ బాసర ఐఐటీలో ఐదో సంవత్సరం పూర్తి కాకుండానే ఒక సెమిస్టర్ ఉండగా ముందుగానే బెంగళూరులోని ఎవరెస్ట్ ఇంజనీరింగ్ కంపెనీలో ఉద్యోగానికి ఎంపిక అయ్యింది. దీంతో శైలజను అందరూ అభినందించారు. పోతులబొగూడ పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు ఆమెను సోమవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు స్వాతంత్రం, శంకర్, ఆఫ్రీనా, ఫాతిమా, తస్లీమా, ప్రభు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ - మెదక్



ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి మొత్తం 95 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు, డిఆర్ఓ పద్మశ్రీ లతో కలిసి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరుకావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదుల పై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జూదం స్థావరంపై దాడి

నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



నవతెలంగాణ సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామ శివారులో జూదం ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ తన సిబ్బందితో వెళ్లి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి రూ.55 వేల నగదు, మూడు మోటార్ సైకిల్స్, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభంపై సిఫార్సుల కమిటీ సభ్యులుగా డాక్టర్ ఏ చంద్రశేఖర్

నవతెలంగాణ జహీరాబాద్



నిజాం షుగర్ చక్కెర పరిశ్రమలను పునఃప్రారంభించే సిఫార్సుల కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీలో సభ్యుడిగా జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్‌ను నియమించింది. సోమవారం నవ తెలంగాణతో చంద్రశేఖర్ మాట్లాడుతూ జహీరాబాద్ నిజాం షుగర్స్ క్రెడిట్ చక్కెర పరిశ్రమ రైతులు పడుతున్న బాధలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో ఈ కమిటీని వేయడం జరిగిందన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో సభ్యుడిగా మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్‌ను నియమిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జహీరాబాద్ ట్రైడెంట్, మెదక్ ముంబోజిపల్లిలో ఉన్న నిజాం చక్కెర పరిశ్రమలన్నింటినీ కొనుగోలు చేసేందుకు కావాల్సిన సిఫార్సులను చేయడం జరుగుతుందన్నారు. అన్ని పరిశ్రమల కంటే జహీరాబాద్ ట్రైడెంట్ పరిశ్రమ ఎప్పుడూ లాభాలు గడిస్తూ దేశ విదేశాలకు చక్కెరను ఎగుమతి చేసిందన్నారు. మొదటి ప్రాధాన్యతగా ఈ పరిశ్రమలు కొనుగోలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. తనను కమిటీలో చేర్చడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

కాస్తులో ఉన్న రైతులకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వాలి

నవతెలంగాణ -వెల్దుర్తి



కాస్తులో ఉన్న రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం మాసాయిపేట మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కే మల్లేశం మాట్లాడుతూ మండల పరిధిలో చెట్ల తిమ్మేపల్లి శివార్లో 158 సర్వే నంబర్లు ఉన్న రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు గత 50 సంవత్సరాల నుండి కాస్తుల ఉండి సాగు చేసుకుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం భూ ప్రక్షాళన పేరుతో పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వకుండా ఆపిందన్నారు. సర్వేనెంబర్ 158 ఫారెస్ట్ భూమిని రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ మోసానికి పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ ఫారెస్ట్ అధికారులు కలిసి సర్వే చేసి రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకురాలు నాగమణి ఐలయ్య పోచయ్య నర్సింలు బిక్షపతి శివమొల్లు పోచమ్మ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న 30 ఫోన్ల రికవరీ


నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



ప్రజలు పోగొట్టుకున్న 30 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు సీపీ డాక్టర్ బి.అనురాధ తెలిపారు. సోమవారం సీపీ ఆఫీస్‌లో ఆమె చేతుల మీదుగా బాధితులకు ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్‌ఫోన్ ఎక్కడైనా పడిపోయినా, ఎవ్వరైనా దొంగలించినా వెంటనే సీఈఐఆర్‌లో డాటా నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సీఈఐఆర్ పోర్టల్‌లో 2001 మంది సెల్ఫోన్ పోయినట్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. 612 సెల్ ఫోన్లు ట్రేస్ అవుట్ చేసి, అందులో నుండి 330 సెల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు. మిగతా ఫోన్లు కూడా త్వరలో ట్రేస్ ఔట్ చేసి అప్పగించడం జరుగుతుందన్నారు. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, మీసేవ కేంద్రానికి వెళ్లి %ష్మష్మ.ఎవఱఆ.స్త్రశీఙ.ఱఅ% అనే వెబ్సైట్లో వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎస్. మల్లారెడ్డి, వన్ టౌన్ సీఐ కృష్ణారెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది శ్రీకాంత్, స్వప్న, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

సీపీని మర్యాద పూర్వకంగా కలిసిన సీఐ

నవతెలంగాణ-తొగుట



సీపీని మర్యాద పూర్వకంగా కలిసామని సీఐ ఎస్కె. లతీఫ్ తెలిపారు. సోమవారం తొగుట నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్కె లతీఫ్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధను కలిసి పూల మొక్క అందజేశారు. సైబర్ నేరాలపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సీపీ ఆయనకు సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు.

చెకుముఖి పోటీలు ఎంతో అవసరం

నవతెలంగాణ -గజ్వేల్



సమాజానికి చెకుముఖి పోటీలు ఎంతో అవసరమని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ సత్యం అన్నారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంద విశ్వాసాలను వ్యాప్తి చెందకుండా వారిలో శాస్త్రీయ వైఖరులను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. జన విజ్ఞాన వేదిక అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- కేంద్ర ప్రభుత్వ ప్రైవేటు, కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకించండి
- సీఐటీయూ రాష్ట్రం అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ -గజ్వేల్

'ఫిబ్రవరి 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటు, కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకించండి' అని సీఐటీయూ రాష్ట్రం అధ్యక్షులు చుక్క రాములు పిలుపునిచ్చారు. సోమవారం ఇందుకు సంబంధించిన కార్యక్రమాన్ని ప్రజ్ఞాపూర్‌లో రాణెబ్రేక్‌లైన్ పరిశ్రమలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలన్నారు. కార్మిక, ఉద్యోగ, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతుల సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం, గ్రామీణ ప్రాంతంలో రైతాంగం బంద్ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను రద్దు చేసిందని, యజమానులకు ఉపయోగపడే విధంగా నాలుగు కార్మిక కోడులు రూపొందించడం జరిగిందని అన్నారు. వీటివల్ల పరిశ్రమల్లో యూనియన్ లేకుండా, యూనియన్ ఏర్పాటు చేయకుండా యాజమాన్యాలకు సహకరించడం ఎంత వరకు సమంజసమన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలేదన్నారు. డ్రైవర్ల పొట్ట కొట్టే విధంగా హిట్‌రన్ చట్టం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే, బ్యాంకులు ఎల్ఐసి పోర్టులు తదితర విలువైన జాతీయ ఆస్తులను తక్కువ ధరకు అంబానీ ఆదానీలకు కట్టబెట్టడం జరుగుతుందన్నారు. 9 సంవత్సరాల కాలంలో రూ.14.23 లక్షల కోట్లు కార్పొరేట్ సంస్థలకు రాయితీలు ఇచ్చిందన్నారు. ఈ సమయంలో అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి భారత ప్రజలందరి మీద భారం వేసిందన్నారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా ప్రజలందరిపై భారం పడుతుందన్నారు. ప్రజలకు సరఫరా చేస్తున్న ఉచిత విద్యుత్ పోతుందన్నారు. రాష్ట్రాల హక్కులు తొలగిస్తూ సమైక్య వ్యవస్థను దెబ్బతీస్తుందన్నారు. సుమారు 40 సంవత్సరాలుగా పని చేస్తున్న స్కీం వర్కర్లు... అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం హెల్త్ వర్కర్స్ ఎలాంటి హక్కులు లేకుండా పని చేస్తున్నారన్నారు. కనీస వేతనాలు, గుర్తింపు కార్డులు, పీఎఫ్, ఆరోగ్య బీమా, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు లేవని తెలిపారు. పెరుగుతున్న ధరలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కనీస పెన్షన్ రూ.10 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో సుమారు సంవత్సరంపైగా ఆందోళన చేస్తే రైతు వ్యతిరేక చట్టాల రద్దు చేసిన అప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు కలిపి మద్దతు ధర నిర్ణయించాలన్నారు. స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ కార్మికులకు రోజుకు రూ.600 వేతనం ఇచ్చి, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల మధ్య చీలిక తీసుకొచ్చి మత విద్వేష భావజాలాన్ని పెంపొందిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై కార్మికుల ఉద్యోగులు ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, యూనియన్ నాయకులు బిక్షపతి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింలు, మల్లయ్య, రంగారెడ్డి ,వెంకట్రావు, రాజగోపాల్, రవికుమార్, స్వామి, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో రైతులకు గౌరవెల్లి నీరు

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలో గ్రామంలో నిర్మిస్తున్న ప్రాజెక్టు పనులను త్వరలోనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని అక్కన్నపేట, గండిపల్లి, అంతక పేట, గుబ్బడితో పాటు పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అక్కన్నపేటలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ గండిపల్లి లో పల్లె దావఖాన అంతక పేటలో వ్యాయామశాలలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు నుండి గండిపల్లి ప్రాజెక్టులోకి నీటిని తీసుకొచ్చే విధంగా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్ జడ్పీటీసీ మంగ శ్రీనివాస్. సింగిల్ విండో అధ్యక్షులు బొలిశెట్టి శివయ్య పిసిసి సభ్యులు మాజీ సర్పంచ్ లింగమూర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య సర్పంచులు ముత్యాల సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాము, బండి కుమార్, గండిపల్లి ఎంపీటీసీ ప్రమీల సోమనాయక్, బుర్ర ప్రభాకర్, సంపత్ కుమార్, లావణ్య రాజిరెడ్డి, లింగంపల్లి సారయ్య, బందారం రాజయ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పత్తి రైతులు

- 31తో సీసీఐ కొనుగోలు కేంద్రాల మూసివేత
- ఇంకా ఇండ్లు, పంట చేనులల్లో 20 శాతానికిపైగా మిగిలిన పత్తి

నవ తెలంగాణ -గజ్వేల్



రెక్కలాడితే గాని డొక్కా నిండని రైతు శ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించకపోవడం తో రైతులను ఆందోళన కలిగిస్తుంది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని ఆశించిన కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నామమాత్రంగా కేంద్రాలు పెట్టి కొన్న మా అంటే కొంత కొని కేంద్రాలను ఎత్తు వేస్తున్నారు. దీంతో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలపై రైతుల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ప్రైవేట్ వ్యాపారులకు కుమ్మక్కై ఎత్తివేస్తున్నారని విమర్శలు వస్తూనే ఉన్నాయి. బహిరంగ మార్కెట్లో ధరలు పెరగక సీసీఐ కేంద్రాల్లో తమ ఉత్పత్తులను అమ్ముకుందామంటే సీజన్ ముగిసేకముందే ఆ కేంద్రాలను మూసివేయాలని కేంద్రం నిర్ణయించడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం 80% వరకే పత్తి విక్రయాలు చేసినట్లు రైతులు పేర్కొంటున్నారు. మరో శాతం పైగా పత్తి ఉత్పత్తులు రైతుల ఇళ్లలోనే నిలువలు ఉన్నాయి. మరో 45 రోజులు పాటు సిసిఐ కొనుగోలు సాగుతే పూర్తిస్థాయిలో అమ్మకాలు జరిగే అవకాశం ఉండేది. సీసీఐ అధికారులు జిల్లాలో మార్కెటింగ్ శాఖ అధికారులకు ఈనెల 31న కేంద్రాల మూసివేస్తామని సమాచారం ఇచ్చారు. దీంతో రైతుల్లో ఆందోళన ప్రారంభమైంది. సీసీఐ కేంద్రాలు లేకపోతే ప్రైవేట్ వ్యాపారాలు ధర తగ్గిస్తారని రైతులు దిగులు చెందుతున్నారు. గజ్వేల్ మార్కెట్ యార్డుకు గజ్వేల్, కొండపాక, కుకునూరు పల్లి, తదితర ప్రాంతాల నుండి పత్తి మార్కెట్ కి తరలివస్తుంది. సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు కేంద్రాల మూసివేతకు రంగం సిద్ధ మైంది. ఈనెల 31 నుంచి కేంద్రాల్లో కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు సంబంధిత అధికారులు మార్కెటింగ్ శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. సీజన్ ముగియకుండానే కేంద్రాల మూసివేత నిర్ణయం తీసుకోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. బహిరంగ మార్కెట్లో పత్తి ధర క్రమం గా తగ్గుతున్న వేళ.. రైతులంతా పత్తి అమ్మకాలకు సీసీఐ కేంద్రాలపైనే ఆధారపడ్డారు. ఈ క్రమంలోనే 6.16 లక్షల క్వింటాళ్ల పత్తిని ఆ సంస్థ కొనుగోలు చేసింది. ప్రైవేట్ వ్యాపారులు 2 లక్షల క్వింటాళ్ల లోపే పత్తినీ కొనుగోలు చేశారు. ఇంకా రైతుల ఇళ్లలో పత్తి నిల్వ ఉంది. కానీ అధికారుల తాజా నిర్ణయం శాపంగా మారింది. జిల్లాలో 1.08 లక్షల ఎకరాల్లో పత్తి సాగులోకి వచ్చి ంది. వాతావరణం అనుకూలిస్తే సుమారు 10 క్విం టాళ్ల దిగుబడి రావాలి. కానీ ఈసారి 6-8 క్విం టాళ్లకు మించి దిగుబడి రాలేదు. చేతికందిన దిగుబడులకు ఆశించిన స్థాయిలో మద్దతు ధర దక్కడం లేదు. జిల్లాలో 10 లక్షల క్వింటాళ్లకు పైగా ఉత్ప త్తులు వస్తాయని అంచనా. పత్తికి గత సంవత్సరం రూ. 6,080- 6,380 మద్దతు ధర ఉండగా, ప్రభుత్వం ఈసారి రూ.6,620-7,020 పెంచింది. ఇందులో మీడియం స్టేపుల్కు రూ.6,620, లాంగ్ స్టేపుల్కు రూ.7,020 ధరగా నిర్ణయించిన సంగతి తెల్సిందే. సీజన్ ఆరంభంలో క్వింటాల్.కు ధర బహిరంగ మార్కెట్లో రూ. 7 వేల వరకు పలికింది. ఇంకా ధర పెరుగుతుందని రైతులు ఎదురుచూశారు. కానీ భిన్నమైన పరిస్థితి ఏర్పడింది. అంతర్జాతీయ మార్కెట్లో పత్తికి డిమాండ్ పడిపోవడంతో పత్తి గింజల ధర క్వింటాల్కు కొన్ని నెలల క్రితం రూ. 3,500 పలకగా నేడు రూ.2,700కు పడిపోయింది. క్యాండీ (356 కిలోలు) ధర రూ.70 వేల వరకు పలి కితే నేడు అది రూ.54 వేలకు పడిపోవడం రైతు లకు శాపంగా మారింది. ఫలితంగా పత్తి ధర బహిరంగ మార్కెట్లో గణనీయంగా పడిపోయిం ది. ప్రస్తుతం క్వింటాల్ ధర రూ.6,000-6400కు మించి పలకడం లేదు. బహిరంగ మార్కెట్లో ధర పెరగకపోవడంతో రైతులు సీసీఐ కేంద్రాల్లోనైనా ప్రభుత్వం ప్రకటించిన ధరకు తమ ఉత్పత్తులు అమ్ముకోవడానికి మొగ్గుచూపుతున్నారు. జిల్లాలోని సిద్దిపేట, తొగుట, కొండపాక, దౌల్తాబాద్లో ఒక్కోటి చొప్పున, బెజ్జంకిలో 2, హుస్నాబాద్ లో 4, గజ్వేల్లో 6, చేర్యాలలో 6 సీసీఐ కేంద్రాలు నడుస్తు న్నాయి. ఆయా కేంద్రాల్లో ఇప్పటివరకు 6.16 లక్షల క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోళ్లు జరిగాయి. ఇకపోతే ప్రైవేట్ వ్యాపారులు ఇప్పటివరకు 1.96 లక్షల క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారు. కాగా గతంలోనే సిపిఎం పార్టీ పత్తి కొనుగోలు కేంద్రాలను పత్తి సీజన్ ముగిసే వరకు ఉంచాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు పేరుకు ఏర్పాటు చేసి కొంతకాలమే మార్కెట్లో ఏర్పాటు చేసి ఆ తర్వాత ఎత్తివేయడంతో రైతులు దళారులను ఆశ్రయించక తప్పడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేరుకే ,కొనుగోలు కేంద్రాలు పెట్టి ప్రైవేట్ వ్యాపారులతో కుమ్మక్కై కొనుగోలు కేంద్రాలను ఎత్తివేస్తున్నారని విమర్శలు ఇప్పటికే ఉన్నాయి. తాజాగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్లయ్య సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పత్తి కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

పత్తి కొనుగోలు సెంటర్లను కొనసాగించాలి: సీపీఐ(ఎం)



పత్తి సీజన్ ముగియకుండానే కొనుగోలు సెంటర్లు మూసివేసే చర్యలు మానుకోవాలని సిద్దిపేట సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఎత్తివేస్తున్న సందర్భంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వేల ఎకరాల భూముల్లో రైతులు పత్తి తీయడం కొనసాగుతుందని, రైతుల ఇంటి వద్ద కూడా కింటల్లా పత్తి ఉన్నదని వాటన్నిటినీ కొనుగోలు చేయకుండానే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు జనవరి 31 తో నిలుపుదల చేస్తుందని విమర్శించారు. ఫిబ్రవరి చివరి వరకు కొనుగోలు కొనసాగించాలని రైతులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులను వ్యవసాయానికి దూరం చేసే విధంగా రైతు వ్యతిరేక చట్టాలు తీసుకుని వచ్చిందని రైతుల పోరాటంతో చట్టాలు రద్దు చేసిందని అన్నారు. తాజాగా మరల పంటలు మొత్తం కొనుగోలు చేయకుండానే రైతులను ఆర్థికంగా ఇబ్బంది పెట్టి నష్టం చేసే విధంగా చర్యలు ఉన్నాయని విమర్శించారు. రైతులు పండించిన మొత్తం పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు లేనిచో రైతులను సమీకరించి ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పీఠం బీఆర్ఎస్ కైవసం

- చైర్మన్‌గా దుర్గాప్పగారి అశోక్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక

నవ తెలంగాణ నర్సాపూర్



నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ పార్టీ దక్కించుకుంది. చైర్మన్‌గా దుర్గాప్ప గారి అశోక్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్‌పై 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసం పెడుతూ అదనపు కలెక్టర్ రమేష్‌కు ఫిర్యాదు చేశారు. అవిశ్వాసం పెట్టకముందే మురళీధర్ యాదవ్ స్వచ్ఛందంగా తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. దీంతో వైస్ చైర్మన్‌గా ఉన్న నహీమొద్దీన్‌కు ఇన్చార్జి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఖాళీగా ఉన్న మున్సిపల్ చైర్మన్ భర్తీ కోసం సోమవారం ఉదయం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జయచంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో 15 వార్డులు ఉండగా ఇందులో 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు, 6 మంది బిజెపి కౌన్సిలర్లు ఉన్నారు. చైర్మన్ పదవికి మెజారిటీ కౌన్సిలర్లు ఉన్న పార్టీ చెందిన వ్యక్తి చైర్మన్‌గా ఎన్నికవుతారు. బీఆర్ఎస్ పార్టీకి 9 మంది కౌన్సిలర్లు ఉండడంతో పాటు ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, వెంకట్‌రామ్‌రెడ్డిల ఓటు సైతం చైర్మన్ ఎన్నికకు చెల్లుబాటు కావడంతో బీఆర్ఎస్ పార్టీకి 12 మంది సభ్యుల అయ్యారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు బిజెపి కి చెందిన 6 మంది కౌన్సిలర్లు హాజరు కాకుండా గైరాజరయ్యారు. ఈ ఎన్నికల్లో ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్‌గా ఉన్న అశోక్‌గౌడ్‌ను చైర్మన్‌గా కౌన్సిలర్ తంగేడిపల్లి సరిత ఆంజనేయులుగౌడ్ ప్రతిపాదించారు. మరో కౌన్సిలర్ పంబల రామచందర్ బలపరిచారు. చైర్మన్ ఎన్నిక కోసం పోటీలో మరెవరూ లేకపోవడంతో అశోక్‌గౌడ్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అశోక్‌గౌడ్‌కు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జయ చంద్రరెడ్డి నియామక పత్రం అందజేశారు. అశోక్‌గౌడ్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, వెంకట్ రామిరెడ్డి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ లు రాజు యాదవ్, వెంకట్ రామ్ రెడ్డి తదితరులు అశోక్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించారు.

కేంద్రం విధానాలను తిప్పికొట్టాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ -సదాశివపేట



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. సదాశివపేట మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో అనుసరించిన విధానాల మూలంగా దేశం దివాలా తీసిందన్నారు. ప్రజల సంపద అంబానీ, అధానీ లాంటి కార్పొరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెట్టిందన్నారు. దేశానికి తిండి పెట్టే రైతాంగం పట్ల అనేక భారాలు మోపిందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను బలవంతంగా భూముల నుండి వెళ్లగొట్టే ప్రయత్నం చేసిందన్నారు. రైతాంగ ఉద్యమాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు. వాటిని దొడ్డిదారిన అమలుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అనుకూలంగా ఉన్న లేబర్ చట్టాలు యజమానులకు అనుకూలంగా మార్చు తున్నది అన్నారు. ప్రజలకు హక్కులు లేకుండా చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్, రైతు,వ్యకాస మండల కార్యదర్శులు టి భూషణం టి.ఏసోబు తదితరులు పాల్గొన్నారు..

ఇచ్చిన హామీలను అమలు చేయాలి: సీపీఎం

నవతెలంగాణ-మద్దూరు



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం దూళ్మిట్ట మండల కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశం పార్టీ మండల కమిటీ సభ్యులు సుద్దాల భాస్కర్ అధ్యక్షతన జరిగింది. శశిధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తే ప్రజలు ఉద్యమిస్తారని అన్నారు. గత ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా మోసగించడం వల్లనే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని స్థానిక సమస్యలు కూడా పరిష్కారం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న వాటిని పారదర్శకంగా పరిశీలించి అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, గృహజ్యోతి, గృహలక్ష్మి 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇవ్వాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని, కాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, మండల నాయకులు సత్యనారాయణ, ప్రసాద్, మహేష్,రాజు, నరేష్, సిద్ధులు పాల్గొన్నారు.

నుక్కడ్ నాటక్ పోటీలలో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి

నవతెలంగాణ - మెదక్



నుక్కడ్ నాటక్ పోటీలలో మెదక్ జిల్లా కేజీబీవీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ జేఎన్టీయులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చిప్పలు తుర్తి కేజీబీవీ విద్యార్థినులు నుక్కడ్ నాటక్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతిని కైవసం చేసుకొని రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నట్లు తెలిపారు. నర్సాపూర్ మండలం చిప్పల్ తుర్తి కేజీబీవీ విద్యార్థినులు నుక్కడ్ నాటక్ పోటీలలో రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉన్నదన్నారు. వివిధ కళాశాలల క్యాంపస్ అంబాసిడర్లను అభినందించారు. ఓటరు నమోదు కార్యక్రమాలలో భాగంగా సార్వత్రిక ఎన్నికల్లో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు నమోదుకు వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారిని బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డిలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జారీ చేసిన ప్రశంసా పత్రాలను అందజేశారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
మంగళవారం | 30 జనవరి 2024 | www.navatelangana.com

లక్ష రూపాయల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-పటాన్‌చెరు



నిరుపేదలకు ఆపత్కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతినగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజికి చెందిన లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేయగా.. లక్ష రూపాయల ఆర్థిక సాయం మంజూరు అయింది. ఈ మేరకు లక్ష్మి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి లక్ష రూపాయల ఎల్‌ఓసి అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, ప్రమోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



హద్నూర్ శివారులో వెలసిన వరసిద్ధి వినాయక ఆలయ జయంతి ఉత్సవాల్లో జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు పాల్గొని.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వరసిద్ధి వినా యకుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. పూజ లు చేసి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు, గ్రామ నాయకులు శాలువా, పూలమాలతో సన్మానించారు. వేద మంత్రాలతో స్వామివారి ఆశీస్సులు ఇచ్చారు. భక్తులకు అన్నదాన ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పునీత్ దీక్షితులు, నాయకులు మిథున్ రాజ్, మాతంశెట్టి రాజ్ కుమార్ , ప్రవీణ్ కుమార్, బక్కారెడ్డి, మల్లన్న, పవన్, ఈరన్న, భక్తులు తదితరులున్నారు.

అలాగే సంకట చతుర్థిని పురస్కరించుకుని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గరక పూలతో హారతి చేసి భగవంతుడికి తమ మొక్కులతో దర్శించుకున్నారు.



నూతన పోలీసు స్టేషన్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల పోలీసు స్టేషన్‌కు నూతనంగా మంజూరైన భవన నిర్మాణం కోసం.. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్, పటాన్చెరువు డీఎస్పీ, పోలీస్ అధికారులతో కలిసి సోమవారం స్థల పరిశీలన చేశారు. అలాగే భవన నిర్మాణ ప్లాన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జాతీయ రహదారి 765-డి ని ఆనుకొని, గుమ్మడిదల ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రక్కన 1.17 గుంటల్లో అధునాతన హంగులతో, కార్పొరేట్ కార్యాలయాన్ని తలపించే విధంగా ఈ నూతన పోలీసు స్టేషన్ భవనాన్ని నిర్మించనున్నట్టు తెలిపారు. ఈ నిర్మాణ పనులను హెటిరో గ్రూప్ చేపడుతున్నదన్నారు. హెటిరో గ్రూప్ ఆఫ్ మేనేజర్ రామ్‌మోహన్‌రెడ్డి, డీఎస్పీ పురుషోత్తంరెడ్డి, సీఐ వేణుకుమార్, ఎస్సై లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

పీకేఆర్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో గుండె, జనరల్ ఉచిత వైద్య శిబిరాన్ని నేడు(మంగళవారం) నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు సూచించారు.



ఘనంగా మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ చెరు మండలంలోని ఇంద్రేశం గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింహులు, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బండి శంకర్, దుర్గా రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని కంకోల్ గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సుమన్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె నగేష్ యాదవ్, అయ్యప్పస్వామి, స్వామి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అక్రమ మద్యం స్వాధీనం

నవతెలంగాణ-మునిపల్లి

గోవా నుంచి హైదరాబాద్‌కి అక్రమంగా తరలిస్తున్న 47 మద్యం బాటిళ్లను ఎక్సైజ్ అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి.. ఓ కారును కూడా సీజ్ చేశారు. స్థానిక ఆబ్కారి శాఖ అధికారులు తెలిపిన సమాచారం మేరకు.. బొల్లారానికి చెందిన శంకర్ మరియు అతని అనుచరులు గోవా నుంచి హైదరాబాద్‌కు మద్యం తరలిస్తుండగా.. మునిపల్లి మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద మద్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో ఆబ్కారి శాఖ సర్కిల్ అధికారులు మోహన్‌కుమార్, రమేష్ రెడ్డి,రజిత, ఎస్‌ఐలు విశ్వనాథ్,అనిల్ కుమార్, సిబ్బంది గోపాల్, సతీష్, మల్కయ్య, రామారావు కరీం పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-జోగిపేట



అప్పుల బాధ తాళలేక ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన అందోల్ మండల పరిధిలోని డాకూర్ శివారులో గల నాందేడ్-అఖోల హైవే రోడ్డు పక్కన జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పుల్కల్ మండలం మీన్పూర్ గ్రామానికి చెందిన చెప్యాల గోపాల్(38) అప్పు చేసి ఒకసారి ట్రాక్టర్, హార్వెస్టర్, అలాగే కారులను కొనుగోలు చేశాడు. అయితే అనుకున్నతంగా ఆదాయం రాకపోవడం.. మరోపక్క అప్పులు ఎక్కువగా ఉండడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన అతడు.. రాత్రి అయినా ఇంటికి రాలేదు. డాకూర్ శివారులో గల నాందేడ్-అఖోల హైవే రోడ్డు పక్కన ఓ చెట్టుకు ఉరేసుకుని మృతి చెందాడు. అయితే సోమవారం ఉదయం స్థానికులు గమనించి మృతుని కుటుంబానికి తెలియజేశారు. జోగిపేట ఎస్సై-2 మొగులయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ దుర్మార్గపు పాలన

- అధికారం కోసమే హామీలు..
- పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలి
- ఎమ్మెల్సీ మధుసూదనా చారి

నవతెలంగాణ-జోగిపేట



రాష్ట్రంలో కాంగ్రెస్ దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నదని, అధికారం కోసమే ప్రజలకు హామీలు ఇచ్చారు తప్పా.. వాటి ఆచరణ సాధ్యం కాదని ఎమ్మెల్సీ, జహీరాబాద్ పార్లమెంటు పరిశీలకులు మధుసూదనాచారి అన్నారు. స్థానిక లక్ష్మీదేవి ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ అందోల్ నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధుసూదనా చారి హాజరై మాట్లాడారు. తప్పుడు ప్రచారాలు, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణాలు, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు వ్యూహ్యాలపై ప్రధానంగా చర్చించారు. పార్టీ ముఖ్య కార్యకర్తల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో 70ఏండ్లలో జరగని అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలు, నీటి కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆ పార్టీ మంత్రులు ఇచ్చిన హామీలపై నిలదీస్తే.. వారికి కోపం వస్తున్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అధికార కాంక్షతో వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న బిఆరెస్ పనితీరుని క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించి.. రాబోయే ఎంపీ ఎలక్షన్స్‌లో భారీ మెజార్టీతో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌లు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. అనంతరం నియోజకవర్గస్థాయి బీఆర్‌ఎస్ పార్టీ సర్పంచులను సన్మానించారు. ఇటీవల నియోజకవర్గంలో మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ పరంగా మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ మంజూ శ్రీ జైపాల్ రెడ్డి, మాజీ చైర్మెన్ బాలయ్య, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ మఠం బిక్షపతి, ద.మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నారాయణ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్, ఉదయ్ భాస్కర్, ముఖ్య నాయకులు సాయికుమార్, వీరారెడ్డి, పల్లె సంజీవయ్య, జోగినాథ్, జోగిపేట మున్సిపల్ చెర్మెన్ గూడెం మల్లయ్య, జెడ్పీటీసీ రమేష్, అందోల్ ఎంపీపీ బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేబర్ డిపార్ట్మెంట్ ఏఎల్‌ఓకు 6 సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ-సంగారెడ్డి



ఫిబ్రవరి 16న చేపట్టనున్న సమ్మెకు సంబంధించి లేబర్ డిపార్ట్మెంట్ ఏఎల్‌ఓకుకార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కే. నరసింహారెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి-16న జిల్లాలో పారిశ్రామిక ప్రాంతం కార్మికులు, ఇతర కార్మికులు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక హక్కులు పోయాయని, చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా చేస్తూ కార్మికుల మోసం చేస్తున్నారన్నారు. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, కార్మిక చట్టాలను పరిరక్షించాలని జరిగే సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు పొందిన వారికి పొజిషన్ చూపించాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో గల సర్వే నెంబర్ 381లో 1999సంవత్సరంలో పట్టాలు పొందిన పేదలందరికీ వెంటనే పొజిషన్ చూపించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కార్యదర్శి నరసింహరెడ్డి మాట్లాడుతూ.. గత అనేక ఏండ్లుగా పట్టాలు పొందిన పేదలు ఆ భూమి కోసం పోరాడుతున్నారన్నారు. అయితే గత రెండేండ్లుగా గుడిసెలు, రూములు వేసుకొని వారు అక్కడే ఉంటున్నారని.. వారిపై రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేశారన్నారు. కానీ అక్కడే ఉన్న ప్రభుత్వ భూమిని ఇతర రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ నాయకులు ఆక్రమించు కుంటే మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పట్టాలు పొందిన వారు భూమిలోకి వెళ్లితే కేసులు పెట్టె రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న వారిపై ఎందుకు పెట్టడం లేదన్నారు. అర్హులైన పేదలను గుర్తించి గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు విలువ లేదా అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పట్టాలు పొందిన వారందరికీ పొజిషన్ చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు మంగలి యాదయ్య, ఆంజనేయులు, విట్టల్, మహిళలు పాల్గొన్నారు.

సంగారెడ్డి డీపీఓపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి


గ్రామపంచాయతీల్లో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్న సంగారెడ్డి డీపీఓపై చర్యలు తీసుకోవాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పెద్దాపూర్, వెల్టూరు గ్రామాలతో పాటు కొండాపూర్ మండలం సిహెచ్ కోనాపూర్ గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై సమాచార హక్కు చట్టం ప్రకారం సీసీఆర్ తరపున రికార్డులను పరిశీలించామన్నారు. రికార్డుల పరిశీలన అనంతరం సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామపంచాయతీలో రూ.1,52,44,797లు, వెల్టూర్‌లో రూ.1,30,85,713లు, కొండాపూర్ మండలం సిహెచ్ కోనాపూర్‌లో రూ.73,06,819లు అవినీతి జరిగినట్టు గుర్తించామన్నారు. ఈ మూడు గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతిని గురించి పూర్తి ఆధారాలతో గతంలో జిల్లా కలెక్టర్‌తో పాటు డీపీఓకు కౌన్సిల్ ఫర్ సిటిజన్స్ తరపున నివేదికలను ఇచ్చినట్టు గుర్తు చేశారు. గ్రామ పంచాయతీల్లో అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న డీపీఓపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీసీఆర్ ప్రతినిధులు కోరారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన వారిలో సీసీఆర్ రికార్డుల పరిశీలన విభాగం రాష్ట్ర ఇంచార్జ్ ఎస్ ప్రభు, ఉమ్మడి మెదక్ జిల్లా మీడియా ఇన్చార్జి అహ్మద్, సీసీఆర్ ప్రతినిధులు అశోక్, రాము, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిద్దాం

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు

నవతెలంగాణ-పటాన్‌చెరు



కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలను ప్రతీ ఒక్కరూ ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రామిక భవన్‌లో సోమవారం జరిగిన సీఐటీయూ అనుబంధ యూనియన్ల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చి పదేండ్లు పూర్తయిందని.. అయినప్పటికీ రైతాంగ, కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చి.. ఒరగబెట్టిందేమీ లేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం గత 50 ఏండ్ల గరిష్ట స్థాయికి చేరిందన్నారు. శ్రామికుల నిజ వేతనాలు 20శాతం తగ్గిపోయాయన్నారు. ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉందని ఆరోపించారు. మానవ అభివృద్ధిలో 191 దేశాల్లో ఇండియా 132వ స్థానంలో ఉందని ఇలా అనేక విభాగాల్లో భారతదేశం వెనుకబడి పోవడానికి కారణం మోడీ ప్రభుత్వ విధానాలే అని విమర్శించారు. 2019 నుంచి 2022 మధ్యకాలంలో ఒక శాతంగా ఉన్న బడా కార్పొరేట్ల వాస్తవ ఆదాయం 30శాతం వృద్ధి చెందగా పేదల వాస్తవ ఆదాయం 11శాతం పడిపోయిందన్నారు. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బీజేపీ ప్రభుత్వం హయాంలోనే ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుండి 56శాతం వరకు పెరిగాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కార్పొరేట్ల పరం చేస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 100శాతం వాటాలు తెగ నమ్ముతున్నదని మండిపడ్డారు. నేషనల్ మానిటైజేషన్ పైపుల పేరుతో, మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నదన్నారు. అదేవిధంగా అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తెచ్చిందని ఆరోపించారు. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెచ్చేందుకు కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి.. శ్రమ దోపిడీకి గురిచేస్తున్నదని విమర్శించారు. కనీస వేతనం 26,000 ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం కోట్లాదిమంది కార్మికులను నట్టేట ముంచుతున్నదన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ.. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు వివిధ ప్రభుత్వ ఫెడరేషన్లు కార్మిక సంఘాలు అన్ని కలిసి పెద్ద ఎత్తున సమ్మె చేస్తున్నాయని.. కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, నరసింహారెడ్డి,కార్మిక నాయకులు శ్రీధర్, వీరారావు, రామ్ రెడ్డి, రోషన్ అలీ, వెంకటేష్, శ్రీధర్, భాస్కర్ రెడ్డి, రామకృష్ణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అదనపు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేయాలి

- తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా.. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-సంగారెడ్డి



అదనపు శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయబాబుని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని.. అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. అదనపు సానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయబాబును ఉద్యోగం నుంచి తొలగించాలని, పెండింగ్‌లో ఉన్న 2 నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయబాబు రూ.లక్ష నుంచి 2లక్షల వరకు తీసుకుని ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని.. ఆయన్ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం లేకుండా ఆయన సొంతంగా ఉద్యోగులను నియమిస్తున్నారని ఆరోపించారు. కాబట్టి ఆయన్ను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలన్నారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో తొలగించిన కార్మికులతో వారి కుటుంబ సభ్యులతో పెద్దఎత్తున పోరాటం చేసామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు, సువర్ణ, జనార్ధన్, నర్సింలు, దుర్గయ్య, సంగీత, సుగుణమ్మ, లక్ష్మీనారాయణ, యాదయ్య, శ్రీనివాస్, యాదగిరి, పవన్, సురేందర్, నరసమ్మ, రాజేష్, సురేష్,నర్సింలు, ప్రశాంత్, అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకే వార్షిక ఉత్సవాలు



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో పోటీతత్వంతో పాటు ఆధునిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకే ప్రతీయేడు నూతన ఒరవడితో కూడిన వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు కృష్ణవేణి పాఠశాలల చైర్మెన్ వేదిరే అశోక్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలో శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాల 17వ వార్షికోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పట్టణ ఎస్సై శ్రీకాంత్, ఎంఈఓ బసవరాజ్ హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ చాలా అమూల్య మైనదని.. ఈ దశలో ఎవరైతే క్రమశిక్షణతో మెలుగుతారో వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్‌లను అధికంగా వాడుతున్నారని.. తద్వారా చదువుపై దృష్టి సారించలేకపోతున్నారన్నారు. తల్లిదండ్రులు అది గ్రహించి.. ఎట్టి పరిస్థితుల్లో పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వొద్దని సూచించారు. పాఠశాలల్లో కూడా పోటీతత్వం పెరిగిపోవడంతో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలులోకి తీసుకువచ్చి విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు విద్యాసంస్థలు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమైందన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వశిష్ట, నిజాం, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ పాల్గొన్నారు.

ప్రజాసేవ ఓ వరం : జిన్నారం ఎంపీపీ



నవతెలంగాణ-జిన్నారం

ప్రజాసేవ చేయడం ఓ వరం లాంటిదని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్‌గౌడ్ అన్నారు. జిన్నారంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో సోమవారం సర్పంచులు, ఎంపీటీసీలు, సెక్రటరీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.రాములు బృందానికి ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమా వేశంలో ఎంపీపీ మాట్లాడు తూ.. ప్రజాప్రతినిధులు ప్రజాసే వను నిరంతరంగా కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగానే సర్పంచులు, ఎంపీటీసీలు, సెక్రటరీలు, ఎంపీడీవో బృందాన్ని శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. సన్మానాన్ని అందుకున్న సోలక్పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం ప్రజాపక్షంగా సేవలు అందిస్తామంటూ కార్యక్రమాన్ని చేపట్టిన ఎంపీపీ రవీందర్ గౌడ్, అభినందించారు.

అధికారులకు అవగాహనా సదస్సు..

15 ఫైనాన్స్ అలెక్యుషన్‌కు సంబంధించిన గ్రామ పంచాయతీల వారీగా పలు అంశాలతో కూడిన సన్నాహక సమావేశాన్ని ఎంపీడీవో ఏ రాములు, ఎంపీపీ రవీందర్ గౌడ్‌లు నిర్వహించారు. గ్రామ పంచాయతీలు, శాఖల వారీగా 9 అంశాలతో కూడిన ఫార్మాట్లో ఆయా గ్రామాలకు సంబంధించి ఆరోగ్యం, పారిశుద్ధ్య ఇతరత్రా అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వనరులు కేటాయింపు అవసరాలు తదితరాలపై క్షుణ్ణంగా నివేదికలు తయారు చేయాలని సెక్రటరీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీకాంత్‌రెడ్డి, జింక రమ మల్లేష్, ఎంపీటీసీలు జానా బాయ్, కోరబోయిన లావణ్య నరేష్, ఉపసర్పంచ్ రమేష్, ఎంపీఓ సంతోష్, సూపరింటెండెంట్ రాములు బృందం పంచాయతీరాజ్ శాఖ ఏఈ మల్లేష్, విద్యుత్ అధికారి, ఐకెపి ఏపీఎం నరేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల కాల పరిమితి పెంచాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



సర్పంచ్‌ల కాల పరిమితిని పెంచాలని మండల పరిధిలోని సర్పంచ్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నారాయణఖేడ్ గెస్ట్ హౌస్ ఎదుట వివిధ గ్రామాల సర్పంచ్ లందరూ సోమవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మళ్ళీ ఎన్నికలు జరిపేంత వరకూ తమనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో గ్రామాలను అభివృద్ధి పరచాలని ఉత్సాహంతో ముందుకు వెళ్తున్నామన్నారు. కరోనా కష్ట కాలంలో సుమారు రెండేండ్లు వృథాగా పోయిందని.. ఆనాటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజా సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సుమారు 8 నెలల వరకు తమకు అసలు చెక్ పవరే రాలేదన్నారు. కాబట్టి పదవీ కాలంలో ఇబ్బంది పడిన తమకు.. ఎన్నికలు జరిపే వరకు తమకే పదవీ కాలాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్పంచ్ జగదీశ్వర చారీ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు, పైడిపల్లి సర్పంచ్ ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు, సత్యగమ సర్పంచ్ వెంకటేశం, అనంత సాగర్ సర్పంచ్ రాజు, తుర్కపల్లి సర్పంచ్ స్రవంతి పరమేశ్వర్, జెడ్పీటీసీ సర్పంచ్ రవీందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ స్కూటీ నుంచి మంటలు

నవతెలంగాణ-జోగిపేట



సంగారెడ్డి జిల్లా జోగిపేట ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట పార్కు చేసిన ఓ ఎలక్ట్రిక్ స్కూటీలోని బ్యాటరీ నుంచి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దాంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని డాకూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ బ్యాంక్ పని నిమిత్తం సోమవారం తన స్కూటీపై జోగిపేటకు వచ్చాడు. ఎస్‌బీఐ బ్యాం క్ ఎదుట స్కూటీని నిలిపి బ్యాంకులోకి వెళ్లాడు. అయితే కొద్దిసే పటికి ఆ స్కూ టీలోని బ్యాటరీ నుంచి పొగలు బయటికి వచ్చాయి. దాంతో చుట్టుపక్కల వారు గమనించి.. వెంటనే జోగిపేట ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషను కు సమా చారం అందించారు. పక్కనే బైక్ మెకానిక్ ఉండడంతో అందులో పనిచేసే ఓ వ్యక్తి సాహసోపేతంగా ఆలోచించి తక్షణమే స్కూటీలోని బ్యాటరీని తీసివేసి పక్కనే ఉన్న మురికి కాల్వలో వేశాడు. బైక్ పాయింట్‌లోని వాటర్‌తో పొగమం టలను ఆర్పివేశారు. కాగా అతడు చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. దాంతో పలువురు ఆ బైక్ మెకానిక్‌ను ప్రశంసిం చారు. బ్యాటరీ స్కూటీలోనే ఉంటే పెద్ద శబ్దంతో పేలి ఉండేదని పోలీసులు తెలిపారు. సంగారెడ్డి ప్రాంతంలో స్కూటీని కొనుగోలు చేసినట్టు యజమాని తెలిపారు.

పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏఆర్ డీఎస్పీ రంగనాయక్



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ మెదక్ ఏఆర్ డీఎస్పీ రంగనాయక సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా ఎస్పీ బాలస్వామి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్‌ను సందర్శించడం జరుగుతుందన్నారు. ప్రతినెల 6 పోలీస్ స్టేషన్లను సందర్శించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే వెల్దుర్తి పోలీస్ స్టేషన్ సందర్శించడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా, కరెంట్ బిల్లులు సక్రమంగా చెల్లిస్తున్నారా అని ఎస్సై మధుసూదన్ గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన క్వార్టర్లను పరిశీలించారు. అక్కడక్కడా మరమ్మలు ఉంటే చేపడతామన్నారు. స్టేషన్లో ఏమైనా మరమ్మతులు అవసరం ఉంటే పూర్తి చేయాలని ఎస్సైకి సూచించారు. అన్ని వసతులు మంచిగానే ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామచంద్ర రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పల్లె దవఖానాను ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

పల్లె దవఖానాల వల్ల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందుతుందని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో పల్లె దవఖానాలను స్థానిక సర్పంచ్ దూరగొల్ల రాములతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ పల్లె దవఖానాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బిటి నరసింహులు, వార్డ్ మెంబర్లు ఎర్రగుండ్ల కనకరాజు, కుమ్మరి భూపాల్, శ్రీశైలం, మల్లయ్య, రాములు, శ్రీశైలం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణలు అర్థరహితం

- నిధులను ఎమ్మెల్యే వాడుకోవడం లేదనడం సిగ్గుచేటు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-పాపన్నపేట

మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు వచ్చిన నిధులను వాడుకోలేక వాపస్ పంపుతున్నాడని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు గోవింద్ నాయక్, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వ హాయంలో దళిత సీఎం నుంచి దళిత బంధు వరకు చెప్పిన మాటలన్ని బూటకమన్నారు. గత తొమ్మిదేళ్ల పాలనలో పది నుంచి 20% హామీలు మాత్రమే పూర్తిచేశారన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పంచాయతీకి రూ.15 లక్షలు, ఏడుపాయలకు వంద కోట్లు , మెదక్ రింగ్‌రోడ్‌కు 100 కోట్లు, రామాయంపేట 25 కోట్లు అని ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టారని వారు ఆరోపించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి మరో 25 ఏండ్లు అధికారంలో ఉన్నా సాధ్యం కాదన్నారు. మెదక్‌కు వచ్చిన నిధులు ఎమ్మెల్యే రోహిత్ రావు వాపస్ పంపుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొనడం సిగ్గుచేటన్నారు. ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంచినట్లు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రితో పాటు బీఆర్ఎస్ నాయకులు పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనకట్ట ఎక్కడ పెంచారు చెప్పగలరా అని వారు ప్రశ్నించారు. ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన ఫేక్ ప్రొసీడింగ్స్‌కు ఫైనాన్షియల్ ఆర్డర్ లేదని వారు వివరించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్‌డిఎఫ్ నిధుల ప్రొసిడింగ్ రద్దు చేస్తామన్నారని వారు వివరించారు. ఈ విషయంలో మాజీమంత్రి హరీశ్‌రావు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మభ్య పెట్టాలని చూస్తున్నారని వారు విమర్శించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, పద్మాదేవేందర్ రెడ్డిలపై కోపంతోనే మెదక్ ప్రజలు ఓడగొట్టారన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. పాపన్నపేట, గోపాల్‌పేట మండలాలను కలిపె వెంకంపల్లి బ్రిడ్జి ఎందుకు పూర్తి కాలేదని వారు ప్రశ్నించారు. అదే కామారెడ్డి జిల్లా వైపు ఫార్మేషన్ రోడ్డు పూర్తయింది, ఇక్కడ ఎందుకు కాలేదని వారు ప్రశ్నించారు. రాబోయే ఎంపీ ఎన్నికలలో తమ తడాఖా చూపిస్తామని కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. గత ప్రభుత్వం లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మీసేవ కేంద్రాల చుట్టూ తిప్పిందన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ ల కోసం ప్రజాపాలన నిర్వహించి ప్రజల వద్దకే అధికారులను పంపామని గుర్తు చేశారు. ఈ హామీలు వంద రోజుల్లో పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు వారు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మూడు ఫీట్లు లేరని అంటున్నారని, 6 ఫీట్లు ఉన్న హరీష్ రావును ప్రజలు ఎందుకు నమ్మలేదని వారు నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్న విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తుపెట్టుకొని మాట్లాడాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గోవింద నాయక్, సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, శెట్టి శ్రీకాంత్ అప్ప, కో ఆప్షన్ సభ్యులు గౌస్, కుర్తివాడ ఎంపిటిసి సభ్యులు రమేష్ గౌడ్, నాయకులు నిటలాక్షప్ప, సత్య గౌడ్, కలీం అరికెల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు

- క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం
- మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

విద్యతోనే సమాజంలో ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి అన్నారు. సోమవారం పెద్ద శంకరంపేటలో క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 54 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ఉపకార వేతనం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ విద్య అనేది వికాసాన్ని అందిస్తుందన్నారు. మనం ఎంత సంపాదించినా ఎవరో ఒకరు దోచుకుంటారు కానీ విద్యను మాత్రం ఎవరు దోచుకోలేర వివరించారు. అన్ని దానాల్లో కన్నా విద్య దానం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా జ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు. నవ సమాజ నిర్మాణం కోసం విద్య ఎంతగానో తోడ్పాటు అందిస్తుందన్నారు. క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని మౌలిక వసతులు కల్పించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా ఇలాంటి సంస్థలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ సిఎస్ఆర్ అనూజ్ మైత్రి, మెదక్ డిఎస్పి ఫణి కుమార్, టిఎల్ఎంఎస్‌వి సయ్యద్ అహ్మద్ షేక్, ఆర్ఇఎంఎస్‌వి ఎండి రెహమాన్ ఖాన్, ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి, ఐఎంఎస్ మేనేజర్ ఖాజా మొయినుద్దీన్, అల్లాదుర్గం సిఐ జార్జ్, పెద్దశంకరపేట ఎస్సై బాలరాజ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల పదవీ కాలాన్ని పొడిగించాలి

బిల్లులు చెల్లించాలని సర్పంచ్‌ల వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల ఇన్చార్జిలు కాకుండా సర్పంచ్‌ల పదవీ కాలాన్ని పొడిగించాలని సర్పంచ్‌లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఆయా శాఖల అధికారులను ప్రజా ప్రతినిధులు పలు సమస్యలపై నిలదీశారు. నిజాంపేట గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మీనరసింలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం సొంత డబ్బులను దాదాపు రూ.28 లక్షల వరకు ఖర్చు పెట్టామన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదన్నారు. అధికారులు మాత్రం తన డబ్బులు తనకు ఇప్పించేలా అందరూ సహకరించాలని బాధ తప్త హృదయంతో వేడుకున్నారు. చల్మెడ గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే రూ. 5 లక్షలను డ్రా చేశారని, కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేయాలని సభలో విన్నవించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జగదీశ్వర్ చారి మాట్లాడుతూ సర్పంచులు పదవి కాలం ముగియడంతో ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్లు వస్తున్నారని తెలిపారు. సర్పంచులు కూడా గ్రామాల అభివృద్ధి కోసం చాలా కష్టపడ్డారని, వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జెడ్పీటీసీ విజయకుమార్ మాట్లాడుతూ సర్పంచుల బిల్లులు చెల్లించే వరకు అధికారులతో కొట్లాడుతానన్నారు. సర్పంచులు అహర్నిశలు కష్టపడి గ్రామ అభివృద్ధి కోసం పని చేశారన్నారు. అటువంటి వారి డబ్బులను వెంటనే చెల్లించాలని అధికారులకు సూచించారు. సర్పంచులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, ఏపిఎం రాములు, వ్యవసాయ అధికారి రామ్ నారాయణ, పిఆర్ ఏఈ శరత్, ఆర్ అండ్ బి ఏఈ విజయ సారథి, కరెంటు ఏఈ గణేష్, ఎంఈఓ నీలకంఠం, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, జడ్పిటిసి పంజా విజయ్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమర సేనా రెడ్డి, వైస్ ఎంపీపీ అందే ఇందిరా కొండల్ రెడ్డి, ఎంపీటీసీ బాల్‌రెడ్డి, కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, తిప్పనగుల్ల సర్పంచ్ చంద్రవర్ధిని, వెంకటాపూర్ సర్పంచ్ అనిల్ కుమార్, నస్కల్ సర్పంచ్ కవిత రాజ్ , కల్వకుంట సర్పంచ్ తమన్నగారి కృష్ణవేణి, రాంపూర్ సర్పంచ్ రజిత లక్ష్మణ్ గౌడ్, రజాక్ పల్లి సర్పంచ్ ధర్మ సునీత, చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

మరో రెండు రోజుల్లో పదవీ కాలం పూర్తి

సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నార్సింగి

మరో రెండు రోజుల్లో సర్పంచుల పదవీ కాలం ముగుస్తున్న వేళ మండలంలోని సర్పంచు లందరితో ఎంపీపీ చిందం సబితా రవీందర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి సర్పంచులను శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, ఎంపీడీవో ఆనంద మేరీలు హాజరయ్యారు. మండలంలోని సర్పంచుల ను ఎంపీపీ చిందం సబితా రవీందర్, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డిలు కలిసి ఘనంగా సన్మానించి, మోమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సబితా, సర్పంచులు మాట్లాడుతూ గత పదవి కాలాన్ని గుర్తు చేసుకున్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో కుటుంబ సభ్యులులాగా కలిసిమెలిసి ఉన్నామన్నారు. కరోనా కష్ట కాలంలో సైతం అందరం కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, కలిసి మెలసి ఇబ్బందులను అధిగమించి జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీడీవోల సహాయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకున్నామన్నారు. గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, సిసి రోడ్లు, చెరువు కట్టల పైన విద్యుత్ దీపాలు, ప్రతి గల్లీలో సిసి రోడ్లు వేయించడం, హరితహారంలో భాగంగా మొక్కలు నాటడం, పాడు బడ్డ ఇండ్లను తొలగించడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశామని వెల్లడించారు. అందుకు ప్రభుత్వం నుంచి కూడా సహాయ సహకారాలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో చిందం సబితా రవీందర్, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్, తహసీల్దార్ షేక్ కరీం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మైలారం బాబు, ప్రధాన కార్యదర్శి అంచనూరి రాజేష్, పట్టణ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎర్రం అశోక్ గుప్తా, ఎంపీడీవో ఆనందమేరి, నరేష్ వివిధ గ్రామాల సర్పంచులు ఛత్రియా నాయక్, చేప్యాల మల్లేశం, మహేశ్వరి నరేష్, షేక్ షరీఫ్, సుజాత శ్రీనివాస్, ఎంపీటీసీలు సత్యనారాయణ, సంతోష గొండస్వామి యాదవ్, సుజాత మల్లేశం గౌడ్, అధికారులు ఐకెపి సిసి సుల్తానా, డాక్టర్ రవి కుమార్, సిఆర్పి శాంతి కుమార్, బీట్ ఆఫీసర్ సుప్రియ వివిధ గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులకు తుది సమావేశం



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

సర్పంచులకు ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి శాలువాతో సన్మానించి చివరి సర్వసభ్య సమావేశంలో వీడ్కోలు పలికారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుంచి ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సాధక బాధకాలు తీర్చారన్నారు. గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందించి ప్రజలకు సేవ చేసిన ఆయా గ్రామాల సర్పంచులకు వీడ్కోలు పలుకుతూ ప్రతి గ్రామ సర్పంచికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఆయా శాఖల అధికారులు తమ తమ నివేదికలను వివరించారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచులకు ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, తహసీల్దార్ మన్నన్, ఎంపీటీసీలు శివకుమార్, చంద్రం ప్రసాద్ గౌడ్, సునీత మోహన్, సర్పంచులు లక్ష్మణ్, బిక్షపతి గౌడ్, మంగాదేవి యాదవరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-చేగుంట

యాసంగి సీజన్లో వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉంటుందని, రైతులు మెలకువలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ పేర్కొన్నారు. అనంతసాగర్ గ్రామంలో వరి పంట పొలాలను ఆయన సోమవారం పరిశీలించారు. వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతిని గమనించారు. ఈ పురుగు నివారణకు కింది సూచనలు పాటించాలని వారు సూచించారు. ఈ యాసంగిలో నారుమడి దశలో ఆశించి నష్టపరుస్తుందన్నారు. నారు మడిలో కార్బోఫ్యూరాన్ 3సిజి గుళికలు లేదా 600 గ్రా. ఫిప్రోనిల్ 0.3జి గుళికలు వేయాలన్నారు. ఒకవేళ నారుమడిలో వేయకపోతే 15 రోజుల వయసున్న, పిలకదశలో ఉన్న వరిపైరులో ఈ యాసంగిలో తప్పకుండా ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3సిజి గుళికలు 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు 20-25 కిలోల ఇసుకలో కలిపి బురద పదునులో వేయాలన్నారు. అలాగే మొగిపురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శోభారాణి, రైతులు ఆంజనేయులు పాల్గొన్నారు.

మద్యం షాపులను తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మద్యం దుకాణాలను ఎక్సైజ్ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై విజయ్ సిద్ధార్థ మాట్లాడుతూ మండల కేంద్రంలోని రెండు వైన్ షాపులను తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్ షాపులను నడపాలని ఎలాంటి అవకతవకలు జరిగినా కేసులు పెడతామన్నారు. మద్యం బాటిల్లను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజ్ సిబ్బంది దుర్గారెడ్డి, స్వామి, వేణుబాబు, రజిత, దినేష్ పాల్గొన్నారు.

విజయవంతమైన కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. మేడి విజన్ ఐ హెల్త్ కేర్ సెంటర్ వారి సహకారంతో ఈ క్యాంపు నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాంబయ్యగారి నర్సింలు, మల్కాపురం మోహన్ , బండల నారాయణ, ప్రభాకర్, మెడివిజన్ ఐ హెల్త్ కేర్ సెంటర్ డాక్టర్ దీప, సిబ్బంది గిరీష్ రావత్ , ఉదయ్ కుమార్, ఆంజనేయులు, మాధవి పాల్గొన్నారు.

నేడు కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే రాక



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించే మండల స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జ్ , కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి హాజరు కానున్నారని మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ సోమవారం తెలిపారు. జహీరాబాద్ పార్లమెంటు ప్రభారి బద్దం మహిపాల్ రెడ్డి, మెదక్ సంగారెడ్డి జిల్లాల బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, గోదావరి అంజిరెడ్డి తదితరులు హాజరుకానున్నారు. మండల స్థాయి బీజేపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు మండల శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో 2001-02 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఆ నాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ టీచర్లు మాకు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా నేర్పించారన్నారు. విద్యార్థులు లేటుగా వచ్చినా, క్లాస్‌లో సరిగ్గా చదవకపోయినా కొట్టి నేర్పించేవారన్నారు. ప్రొద్దున కొట్టి సాయంత్రం విద్యార్థులతో కలిసి టీచర్స్ రాజిరెడ్డి సార్, లక్ష్మారెడ్డి సార్ వాలీబాల్ ఆడుతూ విద్యార్థులతో ఒక స్నేహితులుగా ఉంటూ కలిసి ఆడేవారన్నారు. ఆ నాడు సార్లు కొట్టడం వల్లనే మేము ఒక మంచి స్థాయిలో స్థిర పడ్డామని గుర్తు చేసుకున్నారు. ఇంకా ఎన్నో తీపి జ్ఞాపకాలు ఉన్నాయంటూ గుర్తు చేసుకున్నారు. 22 సంవత్సరాలకు క్లాసుమేట్స్ అందరం కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చదువు నేర్పిన గురువులు స్వర్గీయులు రాజమౌళి సార్, మహబూబ్ అలీ సార్‌ను గుర్తు చేసుకున్నారు. అలాగే మరణించిన విద్యార్థులు రాజేష్, మురళి, హంసయ్య, చంద్రంలను గుర్తు చేసుకొని వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, సుధాకర్, లక్ష్మారెడ్డి, లలిత, విజయ లలితలు పాల్గొన్నారు.

శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో చైర్మెన్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని హనుమంతపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో సోమవారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మెన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులు వచ్చే సంవత్సరం వరకు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడిచి దైవమార్గాన్ని చాటాలని ఆయన భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నల్ల కృష్ణ, ఆరట్ల రాజు, విజయ్, శివ గౌడ్, పద్మారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హరీష్ రావు ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలి



నవతెలంగాణ-నార్సింగి

హరీష్ రావు ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలి కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, టీజేఎస్ జిల్లా నాయకుడు బాల్ రాజ్ గౌడ్‌లు సూచించారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మెదక్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రజలకు అన్ని తప్పుడు సంకేతాలు ఇచ్చారన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. తమ ప్రభుత్వం వచ్చి 50 రోజులు కూడా గడవకముందే తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. రెండు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజుల్లో మిగతా గ్యారెంటీలను కూడా అమలు చేస్తామని వెల్లడించారు. ప్రజా తీర్పును శిరసా వహించాలని సూచించారు. హరీష్ రావు, కేటీఆర్‌లకు అధికార మత్తు వదల లేదని, సర్పంచుల బిల్లులు ఆపి వారు ఆత్మహత్యలు చేసుకుంటుంటే చూస్తూ ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు వారి కోసం పోరాటం చేస్తామనడం సిగ్గుచేటన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తుడిచి పెట్టుకు పోతుందని, వాళ్ళ కుటుంబాలు జైలు పాలు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, టీజేఎస్ జిల్లా నాయకుడు బాలరాజు గౌడ్, పార్టీ మైనారిటీ అధ్యక్షుడు ఎండీ రఫీఖ్, మాజీ ఉపసర్పంచ్ బాలాజీ, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింలు, సంధిగారి నర్సింలు గౌడ్, తాళ్ళ చిన్న కృష్ణ గౌడ్, చెర్కం మల్లేశం, రాజా గౌడ్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులు అమ్మకాలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలో పలు ఎరువుల దుకాణాలను ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి రాజనారాయణ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాలలో యజమానులు తప్పనిసరిగా ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలు జరపాలన్నారు. రికార్డులు ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలని, ఎరువుల చట్టప్రకారం ఎరువుల అమ్మకాలను జరపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా తమ ఆధార్ వివరాలను అందజేసి ఎరువులను పొందాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ ఏవో సతీష్ పాల్గొన్నారు.

చెరుకు రైతుకు తీపి కబురు

నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి చర్యలు
సిఫార్సు కమిటీ సభ్యునిగా ఎమ్మెల్యే రోహిత్
సీఎం రేవంత్‌తో సుదీర్ఘ చర్చ



నవతెలంగాణ-మెదక్

చెరుకు రైతుకు తీపి కబురు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాయత్తం అవుతుంది. జిల్లాలో మూతపడిన నిజాంషుగర్స్ చక్కెర కర్మాగారంను పునఃప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. సోమవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నిజాం షుగర్స్ పునఃప్రారంభ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. నిజాం షుగర్స్ పునఃప్రారంభ సిఫారసు కమిటీ చైర్మెన్ మెంబర్‌గా మెదక్ ఎమ్మెల్యే రోహత్‌ను నియమిస్తూ ఉత్తర్వులను జారీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని రైతాంగానికి త్వరలోనే మంచిరోజులు రానున్నాయని, ఎన్నో టన్నుల చెరుకును పండించే మెదక్ జిల్లా రైతాంగానికి ప్రత్యేక రాష్ట్రంలో ఆకలిచావులకు బీఆర్ఎస్ ప్రభుత్వం కారణమైందని మండిపడ్డారు. ప్రత్యక్షంగా 400 మంది, పరోక్షంగా 1100 మంది ఉద్యోగులు మెదక్ మంబోజిపల్లి చక్కెర కర్మాగారంలో పనిచేశారని గుర్తుచేశారు. చక్కెర కర్మాగారంను మూసివేసిన రోజు నుంచి ఇప్పటి వరకు ఉద్యోగులు, చెరుకు పండించే రైతులు పడుతున్న బాధలు వర్ణణాతీతమని తెలిపారు. త్వరలోనే మెదక్ జిల్లా రైతాంగానికి తీపికబురు తెలియజేస్తానని హామినిచ్చారు.

హర్షం వ్యక్తం చేసిన జిల్లా రైతాంగం

నిజాం షుగర్స్ ఫ్యాక్టరీపై నియోజకవర్గ ఎమ్మెల్యే రోహిత్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించడమే కాకుండా పునఃప్రారంభంపై సిఫారసు కమిటీని ఏర్పాటు చేసి అందులో కమిటీ మెంబర్‌గా ఎమ్మెల్యే ఉండడం ఇక్కడి రైతాంగానికి ఎంతో ఉపయోగకరమని, త్వరలోనే నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ప్రభుత్వం చెప్పడంతో జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేశారు.

వంద రోజులలో గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-చేగుంట

కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో సోమవారం స్థానిక సర్పంచ్ దొరగోళ్ల రాములుతో కలిసి సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కావించారు. అనంతరం గ్రామంలో బీసీ కమిటీ హాల్‌ను పరిశీలించారు. గ్రామస్తులు కమిటీ హాల్‌కు ఆర్థిక సహాయం చేయాలని కోరగా బీసీ కమ్యూనిటీ హాల్‌కు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ. 5 లక్షల చొప్పున ప్రొసిడింగ్‌లు ఇప్పిస్తానని వారికి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు 100 రోజుల్లో అమలు చేస్తామని, అందులో రెండు పథకాలు ఇప్పటికే అమలు చేశామన్నారు. త్వరలో మరో రెండు పథకాలను అమలు చేస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ముత్యంరెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు ఎక్కడ అసంపూర్తిగా ఉన్నా వాటిని పూర్తి చేసి తీరుతామన్నారు. నియోజకవర్గంలో ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి తప్ప, మరేం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ భాగ్యమ్మ నాగభూషణం, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నరసింహులు, సీనియర్ నాయకులు శీను, శ్రీకాంత్, రాజు, చౌదరి శ్రీనివాస్, స్వామి, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ టిక్కెట్ ఇస్తే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తా

జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బీరయ్య యాదవ్



నవతెలంగాణ-మెదక్

తెలంగాణా ఉద్యమం నుంచి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పనిచేసిన తనకు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా టిక్కెట్ ఇస్తే పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తానని జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బీరయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమం నుంచి బీఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కొందరికి అవకాశాలు వచ్చాయని, తనకు ఏ అవకాశం రాకున్నా పార్టీలో నిబద్ధతతో పనిచేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల శ్రేయస్సు కోసం, బీసీ, సారా, దళితుల ఉద్యమంలో ఉన్నట్లు తెలిపారు. ఉద్యమంలో కేసులు అయ్యాయని, మూడు సార్లు జైలుకు వెళ్ళడం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీ జనాభా ఎక్కువగా ఉందని, చట్ట సభల్లో బీసీలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు టిక్కెట్ కేటాయిస్తే బీసీ బిడ్డగా చట్ట సభల్లోకి వెళ్లి ప్రజల తరపున గళం వినిపిస్తానని తెలిపారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న కుర్మ కులం సంఘం సభ్యులు తనకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ విషయమై కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశానని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ప్రస్తుత ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. టిక్కెట్ ఇస్తే గెలిపించి పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తానని ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో కోరే ఎల్లయ్య, మల్లేశం, గొండయ్య, విఠల్, మానయ్య, శివకుమార్, కొండయ్య వెంకట్ రాములు, సాయిలు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- చేగుంట : చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామంలో పాలేటి తిరుపతి మరణించాడు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక సర్పంచ్ దోషాల బాల నర్సు, ఎంపిటిసి గూటం నవీన్‌లు మృతుడి కుటుంబ సభ్యును పరామర్శించి, రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగం, స్వామి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆందోళనలకు సిద్ధం

- కార్మిక సంఘాల నాయకుల పిలుపు..



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని పెద్దదించాలని కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త ఆందోళనలకు సిద్ధం కావాలని సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అన్నారు. సోమవారం సిద్దిపేటలో సిఐటియు ఏఐటియుసి హెచ్ ఎం ఎస్ బి ఆర్ టి యు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి ఒకటి నుండి 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కరపత్రాల పంపిణి ఉంటుందన్నారు. 16వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు మల్లేశం, బి ఆర్ టి యు జిల్లా నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ రథం ప్రారంభించిన సర్పంచ్ శ్రీనివాస్



నవతెలంగాణ-మిరు దొడ్డి

అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామానికి చెందిన మాదాసు నగేష్ మాదాసు నరేష్ అనే ఇద్దరు సోదరులు తమ తండ్రి గారైన రాజయ్య, తాతగారైన లక్ష్మీనారాయణల జ్ఞాపకార్థం రూ.80 వేలు, సర్పంచి శ్రీనివాస్ రూ 50 వేలతో గ్రామానికి వైకుంఠ రథాన్ని అందజేశారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం వైకుంఠ రథాన్ని గ్రామానికి అందజేసినందుకు గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాస్ నరేష్ రంజిత్ రవి ఎల్లారెడ్డి చంద్రం రమేష్ నర్సింహారెడ్డి బాల్రెడ్డి లింగం మహేందర్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో గర్భిణులకు కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్

- ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గర్భిణులకు కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ ఇచ్చామని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 'అమ్మ అంటే అందరికీ చాలా ఇష్టం. అమ్మ అంటే చాలా శక్తివంతమైంది. అమ్మను మరింత బలోపేతం చేసే దిశగా రామకృష్ణ మఠం మంచి కార్యక్రమం నిర్వహించడం సంతోషం' అని అన్నారు. పట్టణంలోని విపంచి కళానిలయం లో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ మఠం ఇలాంటి కార్యక్రమం చేయడం అభినందనీయమని, తల్లి గర్భంలో ఉన్నప్పుడు ఆ తల్లి ఎలాంటి ఆహారం తీసుకుంటుందో, ఆ తల్లి ఎలాంటి స్థితిగతులు, ఎలాంటి పరిస్థితుల్లో ఉందనేది పుట్టబోయే బిడ్డ మీద ఆ ప్రభావం ఉంటుందన్నారు. నా బిడ్డ నాకంటే అందంగా ఉండాలి, నా బిడ్డ నాకంటే ఉన్నతంగా ఉండాలి, నా పుట్టబోయే బిడ్డ నా కంటే హుషారుగా, గొప్ప అద్భుతమైన జీవితాన్ని పొందాలని ప్రతి తల్లి ఆశిస్తుందన్నారు. గర్భంతో ఉన్నప్పటికీ తల్లి కష్టపడడం అంటే పుట్టబోయే బిడ్డను కష్టపెట్టడం, పుట్టబోయే బిడ్డ యొక్క మెదడు వృద్ధి చెందడానికి అని అన్నారు. తల్లి మానసికమైన ప్రశాంతత కావాలి అంటే పౌష్టికాహారం తీసుకోవాలనీ, మానసికంగా బాగుండాలంటే మీకు ఇంట్లో అత్త మామలతో, భర్తతో గొడవ లేకుండా, ఉద్యోగం చేసేటప్పుడు ఆ ఉద్యోగం చేసే దగ్గర మీ యొక్క సహచర ఉద్యోగులు గాని, మీ బాస్ తో ఉండే ఇబ్బంది కావచ్చు అదంతా మీపై ప్రభావం చూపుతోందని, వాటిని అధిగమించాలన్నారు. నార్మల్ డెలివరీలో పుట్టే పిల్లలు చురుకుగా ఉంటారనీ, వాళ్ళు ఆరోగ్యంగా ఉంటారనీ, ఈ విషయాన్ని ఆ తల్లికి భర్తకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వాలనీ అన్నారు. నార్మల్ డెలివరీ కోసం మూడో నెల నుండే డాక్టర్లు కొన్ని రకాల వ్యాయామాలు చెబుతున్నారని, వాటిని మీరు పాటించాలని సూచించారు. మొదటి గంట తల్లి పాలు అమృతంతో సమానమని అన్నారు. ఇలాంటి విషయాలు తెలుసుకోవడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లో ఎంతో చైతన్యాన్ని కలిగిస్తాయని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, హెల్త్ సిబ్బంది దీంట్లో ఎంత ట్రైన్ అయితే అంత మంచిగా వారు గర్భిణీలకు గ్రామాలలో వివరిస్తారని చెప్పారు. కెసిఆర్ అంగన్వాడీలలో ఆరోగ్యలక్ష్మి అన్న కార్యక్రమం ద్వారా గర్భిణీలకు పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నారని అన్నారు. బిడ్డ పుట్టగానే కెసిఆర్ కిట్టు అందిస్తున్నారని తెలిపారు. శిక్షణ పొందిన వారితో గర్భిణీలకు యోగ, వ్యాయామాలపై శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గర్భిణీ స్త్రీలు సెల్ ఫోన్ లకు కొంచెం దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, ప్రజాప్రతినిధులు, రామకృష్ణ సేవా సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలి

- ఎమ్మెల్యే హరీష్‌రావు



నవతెలంగాణ-నంగునూరు

యువత క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సోమవారం నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో టీహెచ్ఆర్ యూత్ చింటు గౌడ్, ఇమ్రాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విషయం తెలిసిందే.టీహెచ్ఆర్ సీజన్ -2 వాలీ బాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ కార్యాలయంలో బహుమతులు, నగదు ప్రదానం చేశారు.యువత అన్ని రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. వాలీ బాల్ టోర్నీలో విన్నర్ గా గెలుపొందిన పాలమాకుల గ్రామ టీమ్ కు, రన్నర్ గా నిలిచిన చంద్లాపూర్ గ్రామ యూత్ కు నగదును, ట్రోఫీని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, సిద్దన్నపేట ఎంపీటీసీ బెదురు తిరుపతి,బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-మద్దూరు

నాయి బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు నాయి బ్రాహ్మణుల సంఘం మద్దూరు దూల్మిట్ట మండల అధ్యక్షుడు కొండూరు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కులవృత్తి ఆధారంగా జీవిస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.నాయి బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని.వాటికి చైర్మన్ జిల్లా డైరెక్టర్లను చేయాలని ఆయన కోరారు. తొలి వైద్యులుగా పిలవబడే నాయి బ్రాహ్మణుల కుటుంబాలలోని మహిళలకు ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడి, సెంటర్లలో నియామకాలలో ప్రథమ అవకాశం కల్పించాలని ఆయన కోరారు. నామినేటెడ్ పదవులు దేవాలయాల్లో పాలక మండలి లో పాలకమండలి సభ్యులుగా తీసుకోవాలన్నారు. మార్కెట్ కమిటీ లో అవకాశం కల్పించాలని ఆయన కోరారు. కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జాలిగామ విద్యాకర్, సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షులు కొత్తవాల్ యాద నరేందర్, మాజీ ఉపాధ్యక్షులు వేల్పుల స్వామి, జిల్లా నాయకులు సింగిరాల శ్రీనివాస్, కనకయ్య, కోహెడ శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సింగిరాల వెంకటస్వామి, పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి



నవతెలంగాణ-మిరు దొడ్డి

అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని భూంపల్లి ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ద్వితీయ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ అక్బర్ పేట భూంపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి.సతీష్ కుమార్ రెడ్డి, టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శులు ఆర్ మల్లేశం, జి.శివాజి గార్లు మాట్లాడుతూ ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో జరుగు ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు,అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన టీచర్లకు ప్రభుత్వం న్యాయం చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా వైజ్ఞానిక మహాసభలకు విరాళం అందించిన బక్కి వెంకటయ్య గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. "అంతరాలు లేని విద్య ప్రజల హక్కు ప్రభుత్వ బాధ్యత"ప్రధాన అంశంగా ఈ విద్యా వైజ్ఞానిక మహాసభలు నిర్వహిస్తున్నామని , అసమాన సమాజంలో సమానత్వ విద్య, మహిళల స్థితిగతులు కర్తవ్యాలు, ప్రభుత్వ విధానాలు ఆర్థిక సంక్షోభం అను అంశాలపై ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ సి కాశీం ,బుర్ర రమేష్, ఏ నరసింహారెడ్డి, చందన చక్రవర్తి,ఎస్. వేణుగోపాల్ తదితరులు ప్రసంగించనున్నారు,ముఖ్య అతిథులుగా ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, ధనసరి సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు గార్లు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో భూం పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.రాజేందర్ గారు, టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్స్ ఎ.రాంచంద్రం, సి.హెచ్ నాగరాజు , మండల ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్ , నాయకులు రవిశంకర్ ,దయాసాగర్ , వినయ్ కుమార్, ఉపాధ్యాయులు భాగ్యమ్మ, పద్మావతి , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాలపల్లి కాంగ్రెస్ గ్రామ, యూత్ కమిటీల ఎన్నిక



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి కాంగ్రెస్ గ్రామ యూత్ కమిటీలను ఎన్నుకున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్,సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జనగామ డిసిసి అధ్యక్షుడు ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి , ఆదేశాల మేరకు జాలపల్లి గ్రామ, యూత్ కమిటీలను వేసినట్లు ఆయన తెలిపారు.గ్రామ శాఖ అధ్యక్షునిగా బందారం సాగర్,ఉపాధ్యక్షులు వట్టిపల్లి అశోక్,జక్కుల స్వామి,ప్రధాన కార్యదర్శి గొట్టం నింబ రెడ్డి,కోశాధికారి మెతుకు లింగం శ్రీనివాసరెడ్డి,కార్యదర్శి నాగులపల్లి భాను,కార్యవర్గ సభ్యులు అంగడి సంపత్, గుండెపల్లి సంపత్, లంబ కొమురయ్య, లింగాల సంపత్, బందారం బాలయ్య, రాగుల మైసయ్య, గౌరవ సలహాదారుడిగా గంగుల యాదగిరిలతో గ్రామ కమిటీ వేసినట్లు ఆయన తెలిపారు అదేవిధంగా యూత్ అధ్యక్షునిగా జక్కు నరేష్ యాదవ్, ఉపాధ్యక్షునిగా నాగులపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి అల్లాడి రాజు ,కార్యదర్శి నాగులపల్లి వాసు, కార్యవర్గ సభ్యులు తుపాకుల శ్రీనివాస్, చొప్పరి అనిల్, గొడుగు మహేష్, లతో కమిటీలను ఎన్నుకోవడం జరిగినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి ,మాజీ సర్పంచులు మెతుకు రామ్ రెడ్డి, బూర గంగాధర్, నాయకులు చెట్కూరి వెంకటేశ్వర్లు, చలకల శ్రీనివాసరెడ్డి, సర్మెట్ట కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేద కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 120 చదరపు గజాల ఇంటి స్థలాన్ని పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జోగినిపల్లి రాజేశ్వర్ రావు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకట మావో మాట్లాడుతూ చేర్యాల పట్టణ కేంద్రం తోపాటు మండలంలోని గ్రామాలలో సుమారు 2 వేల కుటుంబాలు పూర్తిగా ఇంటి స్థలం లేని నిరుపేదలు నిలువ నీడ లేక అద్దె ఇండ్లలో ఉంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం ఉన్న వారికి గృహలక్ష్మి పథకాన్ని వర్తింప చేస్తామని ప్రకటించినప్పటికీ పూర్తిగా నిరుపేదలైన ఇంటి స్థలము లేని కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 120 గజాల స్థలాన్ని ఇవ్వాలని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిరుపేదల పట్ల వెంటనే చొరవ చూపాలని కోరారు. సెంటు భూమి లేని కుటుంబాలను ముందుగా ఆదుకొని ఇంటి స్థలాలు మంజూరు చేసి వీరందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో నిరుపేదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంటి స్థలాలు లేని పేదలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్ కమిటీ సభ్యులు గర్నపల్లి చంద్రం, పాల వెంకటేశం, యాడారం బ్రహ్మయ్య, చెవిటి సిద్ధులు, భీమరాజు ,సూర్న బాలయ్య, కత్తుల నరసింహారెడ్డి, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలి

- డీబీఎఫ్ రాష్ట్ర నాయకులు



నవతెలంగాణ -గజ్వేల్

సీసీఐ కొనుగోలు ప్రక్రియ ఈ నెల 31 ముగింపు ప్రక్రియను ఉపసంహరించుకొని కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని సోమవారం డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుతో కలిసి ఎ ఎమ్ సి సెక్రటరీ జాన్ వేస్లీ కి వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్లో కార్యదర్శి తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే రైతులు సీసీఐ ద్వారా పత్తి అమ్మకాలకు సిద్ధమవుతుండంతో హఠాత్తుగా ముగిస్తున్నామనే వార్త రైతుల పట్ల తీవ్ర ఆందోళన గురిచేస్తుందన్నారు. ఒక వైపు ఏ ఈ ఓ లు పత్తి దిగుబడి ఎకరాలను సరిగ్గా వ్రాయకపోవడం వలన రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొని మళ్ళి తిరిగి వ్రాయుంచుకొని ఇప్పుడిప్పుడే సీసీఐ కొనుగోలు సెంటర్ లకు తరలిస్తున్న అన్నారు.నూతన సంవత్సరం అప్పుడు సెలవు,సంక్రాంతి పండుగకి మరిన్ని సెలవులు,పత్తి మీళ్ళులలో అధిక మెత్తంలో పత్తి ఉన్నది వచ్చే పత్తి వేయడానికి స్థలం లేదని మరిన్ని సెలవులు తిసుకున్న సీసీఐ ఇప్పుడు జనవరి 31 చివరి తేది అనడం పట్ల రైతులు తీవ్రంగా నష్టపాయే ప్రమాదమున్నందన్నారు.జగదేవ్ పూర్, మిరుదొడ్డి, తొగుట, కుకునూర్ పల్లి, ములుగు, మార్కుక్ మండలాల రైతులు అరుగాళ్ళం కష్టం చేసి మళ్ళీ దళారులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దళారులు సిండికేట్ గా మారి మరింత నష్టం చేడానికి సీసీఐ అధికారులు వీలు కల్పిస్తున్నట్లు విమర్శించారు. వెంటనే సీసీఐ కొనుగోలు పక్రియను కొనసాగించాలని కోరుతున్నామన్నారు. ఎ ఎమ్ సి సెక్రటరీ స్పందిస్తూ సీసీఐ పత్తి కొనుగోలు పక్రియ కొనసాగించడం కొసం నా స్థాయి వరకు ప్రయత్నం చేస్తూ సీపిఐ దృష్టికి తీసుకుపోతున్నట్లు స్థానిక మార్కెట్ సెక్రటరీ జాన్‌వెస్లీ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

గణిత విభాగంలో పరిశోధకుడు నరేష్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గణిత విభాగం పరిశోధకుడు నరేష్ పరకాలకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్. ఎం. రమేష్ కుమార్ గారు సోమవారం నరేష్ పరకాలకు డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. ఏ స్టడీ ఆన్ మల్టీ డైమెన్షనల్ ఫిక్స్ పాయింట్ రిజల్ట్స్ ఆన్ వేరియస్ మెట్రిక్ స్పేసెస్ విత్ అప్లికేషన్స్ అనే అంశంపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మ్యాథమెటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. జి. ఉపేందర్ రెడ్డి గారి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. మేడిపల్లి గ్రామం, చిన్నకోడూరు మండలం, సిద్దిపేట జిల్లాకు చెందిన నరేష్ పరకాల ప్రస్తుతం శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఘట్కేసర్ గణిత విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సులో 25 కు పైగా పరిశోధన పత్రాలు ప్రచురించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్. సిహెచ్. గోపాల్ రెడ్డి, రిజిస్టర్ ప్రొఫెసర్. ఏ. రవి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రొఫెసర్. బి. సురేందర్ రెడ్డి, ప్రొఫెసర్. వి. నాగరాజు గణిత విభాగం ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వారితోపాటు గణిత విభాగ అధిపతి డాక్టర్. పి.మద్దిలేటి, డాక్టర్. డి. హైమావతి, డాక్టర్. ఎం. కిరణ్ కుమార్, డాక్టర్. ఎ. శ్రీనివాస్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మరియు ఇతర పరిశోధక విద్యార్థులు అభినందించారు.

వరిలో మొగిపురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-కొమురవెల్లి

వరి పంటలో మొగి పురుగు ఉధృతి అధికంగా ఉందని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి నరేష్ తెలిపారు. సోమవారం మండలంలోని ఐనాపూర్, పోసాన్ పల్లి గ్రామాలలో వరిపంట పొలాలను పరిశీలించారు ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో కాండం తొలిచే పురుగు (మొగి పురుగు)ఉధృతి కనబడుతుందని, రైతు సోదరులు ఉధృతి ని బట్టి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. తల్లి రెక్కల పురుగులను నివారిస్తే ఉధృతి తగ్గుతుందని అందుకుఎకరాకు 8 లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సాయంత్రం వేళలు పొలం గట్టు చివరన ఒక లైట్ ట్రాప్, లేదా చిన్న పాటి మంట పెడితే మంటకు తల్లి రెక్కల పురుగులు ఆకర్షించబడి చనిపోతాయని తెలిపారు. నాట్లు వేసి 15 నుంచి 20 రోజుల లోపు వరి పొలాలకు కార్బో ఫిరాన్ 3జీ గుళికలు ఎకరానికి 10 కిలోలు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గులికలు ఎకరానికి 8 కిలోలు చల్లుకోవాలని ,వరినాటు వేసి నెలరోజులు దాటిన రైతులు పొలంలో పురుగు తీవ్రతని బట్టి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50% ఎస్ పి అనే మందును లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. కలుపు (ముదురు) తీసిన రైతులు ఒక ఎకరానికి 15 కిలోల పొటాష్ తో పాటు 15 కిలోల యూరియా చల్లుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు ఉన్నారు.

పంట పొలాలను పరిశీలించిన ఏడీఏ రాధిక



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని నాగపురిలో రైతుల పంట పొలాలను సోమవారం చేర్యాల డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి టీ.రాధిక పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాల్లో మోగి పురుగు కాండం తొలుచు పురుగు ప్రభావాన్ని చూసిన రాధిక పంట సంరక్షణకు కార్తాఫ్ హైడ్రా క్లోరైడ్ 4జి ఎకరాకు 8 కిలోలు లేదా క్లోరంత్ర ఫినోల్ 0.4 జి ఎకరాకు 4 కేజీలు అదేవిధంగా కాటాఫ్ హైడ్రా క్లోరైడ్ 50% ఎస్ పి 2 గ్రా (400గ్రా/ ఎకరానికి) లేదా కురాజిన్ 0.3 మి లీ (60 మీ లీ/ ఎకరాకు)వంటి టెక్నికల్ మందులను వాడాలని రైతులకు సూచించారు. యూరియాను వీలైనంతవరకు తగ్గించాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగపురి రైతు సేవ ఏపీసి చైర్మన్ జక్కుల తిరుపతి, సీఈవో రాజశేఖర్ రెడ్డి, రైతులు కర్ణాకర్, చంద్రం, కాట చంద్రయ్య రమేష్, భీమరాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు ఆదుకుంటా

- ఎమ్మెల్యే హరీష్ రావు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు. అధైర్య పడద్దని ఆదుకుంటానని భరోసా కల్పించారు. వీరి వెంట మాజీ సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మి మల్లయ్య, ఎంపిటిసి ఎర్ర ఎల్లం, మాజీ సర్పంచ్ ముత్యాల దేవేందర్ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

మతపరమైన కార్యక్రమాలకు విద్యార్థులను తీసుకెళ్లిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపట కలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లో సోమవారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. కొండపాక మండలం మర్పడ్గ జెడ్పీహెచ ఎస్ హెచ్.ఎం భైరయ్య సిద్దిపేట మండలం వెల్కటూర్ ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం రాజయ్య ఈ నెల 22న పాఠశాల నడుస్తున్న సమయంలో విద్యార్థులను యూనిఫాంలో ఉండగానే మతపరమైన కార్యక్రమాలకు తీసుకెళ్లారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీడీఎస్.యు, పివైఎల్, డిబిఎఫ్ సంఘాల నాయకులు అనిల్,శేఖర్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వజన కళామండలి జిల్లా నూతన కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా విశ్వజన కళామండలి జిల్లా కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి మాస్టర్ జి అన్నారు. విశ్వజన నూతన కమిటీ ఏర్పాటు చేసేందుకు సోమవారం స్థానిక అంబేద్కర్ భవనంలో కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో జిల్లా కన్వీనర్ గా తుడుము ప్రకాష్, కో-కన్వీనర్ గా బచ్చలి ప్రసాద్, కల్చరల్ కన్వీనర్గా స్వామి, తుమ్మ శ్రీనివాసును నియమించారు. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్వజన కళామండలి జాతీయ ఉపాధ్యక్షురాలు శాంత కుమారి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, విశ్వజన కళా మండలి జాతీయ సెక్రెటరీ బాల నర్సయ్య, గజ్వేల్ అంబేద్కర్ గజ్వేల్ అంబేద్కర్ కమిటీ నాయకులు మన్నె కృష్ణ, మైస రాములు, కృష్ణ, లక్ష్మీ నరసయ్య, శ్రీనివాసు, రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విశ్వజన కళామండలి నూతన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు.

చకుముఖి పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన శ్రీవాణి విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముఖి సైన్స్ సంబరాలు సోమవారం నిర్వహించారు. పరీక్షలలో తమ పాఠశాల విద్యార్థులు ఆర్. ఐశ్వర్య (10 వ తరగతి), కె. కేదారినాథ్ (9వ తరగతి),వి అనన్య(8 వ తరగతి)లు మండల స్థాయిలో ప్రతిభ కనబరచి మొదటి బహుమతి అందుకున్నారని శ్రీవాణి పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ సత్యం తెలిపారు. సిద్దిపేటలో సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించడానికి తమ పాఠశాల కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన ఎంపీటీసీ



నవతెలంగాణ-మద్దూరు

సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డిని రేబర్తి, వంగపల్లి గ్రామాల ఎంపీటీసీ కూరెళ్ళ రాజు గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్‌తో కలిసి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .సిద్దిపేట జిల్లా బిజెపి పార్టీ నూతనంగా జిల్లా అధ్యక్షునిగా గంగాడి మోహన్ రెడ్డిని నియమించడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

విద్యార్థులు స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి సూచించారు. సోమవారం నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్ లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పంపించిన డిజిటల్ కంటెంట్ మెటీరియల్ ని పంపిణీ చేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవీందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కంటే మెరుగైన ఫలితాలను సాధించి నంగునూరు మండలాన్ని ముందంజలో నిలుపాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, ఎంపీటీసీ బెదురు తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగంగౌడ్, మాజీ రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ , బీఆర్ఎస్వై నాయకులు పాల్గొన్నారు.

కొండపాక పాఠశాలలో మండలస్థాయి చెకుముఖి పోటీలు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక, ఖమ్మంపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం చెకుముకి పోటీలను ప్రధాన కార్యదర్శి శోభ రాణి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని ఎనిమిది జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు, మోడల్ స్కూల్ కస్తూర్బా విద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి పరీక్షలో కొండపాక మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం, ఖమ్మం పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం, తిమ్మారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు మూడో స్థానం పొందారు. ఈ పోటీలకు పరిశీలకులుగా బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విటల్ నాయక్, బాలరాజు పాఠశాలలో ఉపాధ్యాయులు కొండపాక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సరిపడా భోజనం అందించాలి



- ఎంపీపీ సాయిలు, జడ్పీటీసి లక్ష్మీ లింగం

నవతెలంగాణ-మిరుదొడ్డి : విద్యార్థులకు ప్రతిరోజు సరిపడా ఆహారాన్ని అందించాలని ఎంపీపీ గెజ్జల సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మీ లింగంలు అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండలం అల్వాల చెప్యాలా ఎక్స్ రోడ్ వద్ద ఉన్న సాంఘిక బాలుర గురుకుల పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిరోజు మూడు పూటలా భోజనాన్ని అందించి వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. హాస్టల్లోని సిబ్బంది తప్పనిసరిగా విద్యార్థులకు సరియైన సౌకర్యాలు కల్పిస్తూ వారికి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. హాస్టల్లో పారిశుద్ధ్యంతో పాటు భోజనం, పరిసరాల పరిశుభ్రత ఏర్పాట్లు సక్రమంగా నిర్వహిస్తే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. విద్యార్థుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించడం మూలంగా విద్యార్థులు అనారోగ్య బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులకు కూరగాయలు తప్పనిసరిగా ఏ రోజుకారోజు తీసుకురావాలన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 30 జనవరి 2024 | www.navatelangana.com

సహచర విద్యార్థి కుటుంబానికి స్నేహితుల చేయూత

నవతెలంగాణ-బెజ్జంకి



తమతో విద్యనభ్యసించి ఆకస్మికంగా మృతిచెందిన సహచర విద్యార్థి కుటుంబానికి చేయూతగా నిలిచి ఔదార్యం చాటారు తోటి స్నేహితులు.మండల పరిధిలోని గుగ్గిల్ల గ్రామానికి చెందిన జేరిపోతుల శంకర్ బాబు మండల కేంద్రంలోని 1998-99 విద్యాసంవత్సరంలో విద్యనభ్యసించాడు.అయనకు ఇద్దరు కూతుర్లు సంతానం.ఇటీవల ఆకస్మికంగా శంకర్ బాబు మృతిచెందడంతో మృతుని కుటుంబానికి తోటి స్నేహితులు చేయూతనందించారు.మృతుని ఇద్దరు కూతుర్ల భవిష్యత్తు కోసం సుమారు రూ.50 వేలు నగదును పోస్టాఫీసు కార్యలయంలో ఫిక్సెడ్ డిపాజిట్ చేసి మృతుని బార్యకు అదివారం పత్రమందజేశారు.బొమ్మిడి లక్ష్మణ్,జెట్టి శ్రీనివాస్, జక్కని శ్రీనివాస్,కముతం శ్రీను,అన్నల్దాస్ మల్లేశం,బూర్గుల రాజు,వడ్డేపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో మాజీ ఎమ్మెల్యే దోపిడీ

- మాజీ ఎమ్మెల్యే రసమయి వాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల ధ్వజం



నవతెలంగాణ-బెజ్జంకి

అధికార దుర్వినియోగానికి పాల్పడి అభివృద్ధి పేరున అందినకాడికి దోపిడీ చేసి బినామీల పేరుతో అక్రమ ఆస్తులు కూడగట్టుకున్న చరిత్ర మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌దేనని, బీఆర్ఎస్ ప్రభుత్వమంటేనే దోపిడీకి నిదర్శమని కాంగ్రెస్ మండల నాయకులు ధ్వజమెత్తారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అనుచిత వాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు ఖండించారు.ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి మాట్లాడారు.అధికార దుర్వినియోగంతో నియోజకవర్గంలోని ప్రతి అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యతలేకుండా చేపట్టి ప్రజా ధనాన్ని దోపిడి మాజీ ఎమ్మెల్యే చేశాడన్నారు.ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి పనుల్లో లోపాలను ఎత్తిచూపి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయించిన ఘనుడు మాజీ ఎమ్మెల్యే బాలకిషనేనని..ఇకనుండి ఎమ్మెల్యే కవ్వంపల్లిపై మాజీ ఎమ్మెల్యే బాలకిషన్,బీఆర్ఎస్ శ్రేణులు అనుచిత వాఖ్యలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి సూచనలు,సలహాలు చేస్తే సహృదయంతో స్వీకరిస్తామన్నారు.రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,నాయకులు అక్కరవేణి పోచయ్య, శానగొండ శ్రావణ్,మంకాల ప్రవీణ్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,కత్తి రమేశ్ హాజరయ్యారు.

అవినీతి బయటపడుతుందనే అడిగిన సమాచారం ఇవ్వట్లేదు

- ఎండీ షాదుల్



నవతెలంగాణ -దుబ్బాక

మున్సిపల్ లో జరిగిన అవినీతి బయటపడుతుందనే తాను అడిగిన సమాచారం ఇవ్వడం లేదని, దుబ్బాక మున్సిపాలిటీలో భారీ అవినీతి జరిగిందని కౌన్సిల్ ఫర్ ఆర్టీఐ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి షాదుల్ ఆరోపించారు. స.హ చట్టాన్ని అమలు చేయడంలో మున్సిపల్ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని, సమాచార హక్కు చట్టం పట్ల కనీస అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సోమవారం దుబ్బాకలో విలేకరులతో వారు మాట్లాడారు. గత నెల 16న సహ చట్టం ద్వారా దరఖాస్తు చేశానని ,నెల రోజులు గడిచిన నేటికీ తాను అడిగిన సమాచారం ఇవ్వట్లేదన్నారు.సహ చట్టంలోని సెక్షన్ 19 (1) ప్రకారం సోమవారం మొదటి అప్పీల్ చేశానన్నారు.మున్సిపల్ అధికారులు సమాచారం ఇవ్వకుండా దాటవేసే ప్రయత్నాలు చేస్తున్నారని,అవసరమైతే తాను హైకోర్టును ఆశ్రయిస్తానని హెచ్చరించారు.దుబ్బాక మున్సిపల్ లో భారీ ఎత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణలు సోషల్ మీడియాలో చక్కెర్లు కొడుతున్నాయని దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా జంగిటి శ్రీనివాస్

నవతెలంగాణ -నంగునూరు



సిద్దిపేట ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సూర్య వర్మ చేతుల మీదుగా నంగునూరు మండల కేంద్రానికి చెందిన జంగిటి శ్రీనివాస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నియామక పత్రాన్ని టీపీసీసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి చేతుల మీదుగా అందుకున్నారు.ఓబీసీ సెల్ జంగిటి శ్రీనివాస్ అధ్యక్షుడు మాట్లాడుతూ తనకు అవకాశాన్ని కల్పించిన దేవులపల్లి యాదగిరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు పదవి రావడానికి సహకరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పెట శంకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు నియమించడం పట్ల నూతన ఉత్సాహంతో పని చేస్తానని చెప్పారు. నంగునూరు మండలంలో ఓబీసీసెల్ బలోపేతానికి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాగుల కృష్ణ,దేవులపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు కాల్వను అక్రమించి.. అక్రమంగా వెంచర్ నిర్మాణం

- అధికారులకు ఫిర్యాదు చేసిన తోటపల్లి గ్రామస్తులు
- చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్



నవతెలంగాణ-బెజ్జంకి

చెరువు నుండి పంటలకు నీరందించే సాగు కాల్వను ఆక్రమించి అక్రమ వెంచర్ నిర్మాణం చేపట్టి ప్లాట్లు విక్రయిస్తున్నారని జిల్లా పరిపాలనాధికారి,నీటిపారుదల,తహసిల్దార్,ఎంపీడీఓ అధికారులకు పిర్యాదు చేసినట్టు పలువురు తోటపల్లి గ్రామస్తులు సోమవారం తెలిపారు.ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతుల్లేకుండా యథేచ్ఛగా అక్రమ వెంచర్ యందు వ్యాపారస్తులు ప్లాట్లు విక్రయిస్తూ కొనుగోలుదారులను మోసం చేస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అక్రమణకు గురైన చెరువు కాల్వ భూమిన స్వాధీనం చేసుకుని పునరుద్ధరించారని వార్డ్ సభ్యుడు శంకర్ అధికారులను డిమాండ్ చేశాడు.

సర్పంచులకు సన్మానం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ కార్యాలయంలో మండలంలోని అయా గ్రామాల సర్పంచులను సోమవారం మండల పరిషత్ అధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగ సన్మానించారు. గ్రామాలాభివృద్ధిలో సర్పంచులు పాత్ర కీలకపాత్ర పోషించారని ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కడగండ్ల కవిత,ఏఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ, వైస్ ఎంపీపీ చెలుకల సభిత, ఎంపీడీఓ దమ్మని రాము, ఎంపీఓ విష్ణు వర్ధన్, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని పాములపర్తి గ్రామంలో తుప్పతి ఐలయ్య (55)సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి తక్షణ సహాయంగా రూ.5 వేలు అందజేశారు. అయన వెంట చెక్కలి రాములు,బొమ్మ యాదగిరి, కొమరయ్యస్వామి,మల్లయ్య తదితరులున్నారు.

ఆన్‌లైన్ ఎగ్జామ్స్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సిద్దిపేట



వెరిటాస్ అండ్ వర్డ్స్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రవేట్ లిమిటెడ్ ఆన్ లైన్ ఎగ్జామ్స్ సెంటర్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే, హరీశ్‌రావు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్

నవతెలంగాణ-మద్దూరు



ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని జాలపల్లి ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాలపల్లి గ్రామంలోని పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం జడ్పీటీసి గిరి కొండల్ రెడ్డి నిధులు కేటాయించినట్లు ఆమె తెలిపారు,బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో 9 ఏళ్లలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ఆమె అన్నారు. తనపై నమ్మకంతో జాలపల్లి, అర్జున్ పట్ల, కమలాయపల్లి, గ్రామ ప్రజలు జిల్లాలోనే అత్యధిక మెజార్టీ అందించి గెలిపించారని వారికి జీవితాంతం రుణపడి ఉంటానని ఆమె తెలిపారు.ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే తన లక్ష్యమని ఆమె అన్నారు

పారిశుధ్య కార్మికులకు బ్లాంకెట్ల పంపిణీ

నవ తెలంగాణ - సిద్దిపేట



ఇందిరమ్మ కాలనీ వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు బ్లాంకెట్లు, బట్టలు అందించినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సిద్దిపేటలో ఆయన మాటాడుతూ ఇందిరమ్మ కాలనీ వాసవి క్లబ్ ఎన్నికల్లో అధ్యక్షులుగా బెజగం కృష్ణమూర్తి, కార్యదర్శిగా కొత్తూరు బాలరాజ్, కోశాధికారిగా కూర శివకుమార్, పిఆర్వో కాపర్తి శ్రీనివాస్ ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా గవర్నర్ భానురి నర్సింలు వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పదిమంది పేదవారికి చీరలు, 10 మంది పేదవారికి పింఛన్, అన్నపూర్ణ పథకం కింద బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నాయకులు గంప కృష్ణమూర్తి , మంకాల నవీన్, యాదవ్ శ్రీనివాస్, పుల్లూరు శివకుమార్, మంకాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మర్కుక్



ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ సిద్దిపేట్ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా స్పెల్ విజార్డ్ (ఇంగ్లీష్ స్పెల్లింగ్ పోటీ) డ్రామా కాంపిటీషన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా మర్కుక్ మండల స్థాయిలో మర్కుక్ మండల విద్యాశాఖ అధికారి ఉదయ భాస్కర్ రెడ్డి సమక్షంలో మండల ఇంగ్లీషు ఉపాధ్యాయుల కన్వీనర్ ఆర్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ మర్కుక్ పాఠశాలలో మండలంలోని 4 హైస్కూల్స్, ఒక ప్రాథమికోన్నత పాఠశాల అంగడికిష్టాపూర్ విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. స్పెల్ విజార్డ్ సంబంధించి మర్కుక్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీజ, 8 వ తరగతి ఇంగ్లీష్ మీడియం ప్రథమ బహుమతి సాదించింది. ద్వితీయ బహుమతి పాములపర్తి ఉన్నత పాఠశాల విద్యార్థి నాగ చైతన్య రెడ్డి గెలుచుకున్నాడు. డ్రామా కాంపిటీషన్లో భాగంగా జరిగిన పోటీల్లో మొదటి బహుమతి జెడ్పిహెచ్ ఎస్ మర్కుక్ విద్యార్థులు శ్రీజ, శాలిని ,హర్షిణ్, వెంకటేష్ లు గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి యుపిఎస్ అంగడికిష్టాపూర్ విద్యార్థినులు గెలుచుకున్నారు. మర్కుక్ ఉన్నత పాఠశాల ఇనార్జి ప్రధానోపాధ్యాయురాలు భూజాత, ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఎం .రమణ రావు, పాములపర్తి ఉన్నత పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు శ్రీనివాస్, యాది రెడ్డి, చేబర్తి ఉపాధ్యాయులు రమాకాంత్ రావు, అంగడికిష్టాపూర్ ఉపాధ్యాయులు రామక్రిష్ణరెడ్డి ,మర్కుక్ పాఠశాల ఉపాధ్యాయులు నరహరి ప్రసాద్, వందన, విద్యధర్ రెడ్డి, కృష్ణ, భ్రమరాంబ, నాగేశ్వరరావు, సంతోష, రజినీ, పియిటీ రజని, మునీర్ సి ఆర్ పి లు లచ్చిరాం నాయక్, అంజలి విద్యార్థులున్నారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ స్వాగత బోర్డుకు తరచూ మరమ్మతులు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ స్వాగత బోర్డులను గజ్వేల్ పట్టణం నుండి తూప్రానికి వెళ్లే రహదారిలో ఒకటి, హైదరాబాదు నుండి గజ్వేల్ కు వచ్చే దారిలో ప్రజ్ఞాపూర్‌లో మరొకటి స్వాగతం బోర్డులు ఏర్పాటు చేశారు. అప్పటి కలెక్టర్ వెంకట్రాంరెడ్డి ఉన్న సమయంలోనే ఈ రెండు బోర్డులను లక్షల నిధులు కేటాయించి ఏర్పాటు చేశారు. బోర్డులు కావలసిన కమాన్ ను పైపుల ద్వారా ఏర్పాటు చేసినప్పటికీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అనే నామకరణ మాత్రం రేడియం ద్వారా ఏర్పాటు చేయడం వల్ల భారీ వర్షాలకు ఎండలకు తరచుగా దెబ్బతిని ఊడిపోతుంది. తాజాగా స్వాగతం బోర్డుపై చాలా చోట్ల పర్మెంటుగా ఆర్టిస్టుతో రాయిస్తుంటారు. గజ్వేల్ లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ స్వాగత బోర్డుకు రేడియం సిస్టం స్టిక్కర్ ఉండే విధంగా ఏర్పాటు చేయడం వల్ల తరచుగా ఊడిపోతుంది. గత నాలుగైదు నెలల క్రితమే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ స్వాగతం బోర్డుపై కొన్ని అక్షరాలు తొలగిపోయాయి. తాజాగా అధికారులు పూర్తిస్థాయిలో తొలగించి మళ్లీ స్టిక్కర్ వేసే అవకాశాలు ఉన్నాయి. అవి ఎంతకాలం ఉంటుందో వేచి చూడాలి మరి. స్థానికులు మాత్రం పర్మినెంట్గా ఉండే విధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ స్వాగతం బోర్డును ఆర్టిస్టుతో చేయించి పెట్టితే బాగుంటుందని కోరుతున్నారు. తరచుగా ఖర్చులు ఎందుకని స్థానికులు భావిస్తున్నారు.

అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు

నవతెలంగాణ-మిరు దొడ్డి



అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మిరుదొడ్డి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. వరల్డ్ నకయమా షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని సరూర్నగర్ ఎల్బీ ఇండోర్ స్టేడియంలో రెండవ అంతర్జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. కరాటే పోటీలకు ఇండియా, బుటన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్ బంగ్లాదేశ్ తో పాటు సుమారు 30 దేశాలకు చెందిన 3000 మంది పాల్గొన్నట్టు తెలిపారు. కరాటే పోటీల్లో మిరుదొడ్డి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు చెందిన 17మంది విద్యార్థులు 8 గోల్డ్ మెడల్స్,9 సిల్వర్ మెడల్స్, సాధించారని మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపాడు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు గోల్డ్ మెడల్స్ హరిని, భవాని, హరిత, హశ్విత,కావ్య సిల్వర్ మెడల్స్ శ్రావణి, ప్రత్యూష,అక్షయ,ప్రసన్నలక్ష్మి, సంజన, రవళి, దీక్షిత, ఆకాంక్ష, రమ్య ,దివ్య సాధించారు అని మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపాడు పథకాలు సాధించిన విద్యార్థులను డీఈవో శ్రీనివాస్ రెడ్డి, జి ఈ సి ఓ ముక్తేశ్వరి మాస్టర్ బురాని శ్రీకాంత్, సురేందర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ ఓ స్వర్ణలత , పిఈటి భాగ్యమ్మ పాఠశాల సిబ్బంది అభినందించారు.

కరాటేలో బంగారు పతకాలు సాధించిన అన్నదమ్ములు

నవతెలంగాణ- గజ్వేల్



కరాటేలో అన్నదమ్ములు బంగారు పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్ దూలం కృష్ణ తెలిపారు. హైదరాబాదులో ఇంటర్నేషనల్ కరాటే మాస్టర్ల ఆధ్వర్యంలో పతకాలు అందుకున్నట్లు సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి సమాజం వ్యవస్థాపకులు రామకోటి రామరాజు ఇరువురు కుమారులు ప్రతిభ సాధించడం తో అందరూ అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. గజ్వేల్ ప్రగతి పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు రామకృష్ణ, రఘురాము కరాటే క్రీడల్లో ప్రతిభ కనబరిచినట్లు ఆయన చెప్పారు. చిన్నతనంలోనే ఇంత ప్రతిభ కనబరిచి బంగారు పథకం సాధించడం వారి కృషి పట్టుదలకే కారణమని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలో ప్రగతి స్కూల్ యజమాన్యం ప్రోత్సాహంతో విద్యార్థులు బంగారు పథకాన్ని సాధించిన ఆయన తెలిపారు. గజ్వేల్ ప్రగతి స్కూల్ యజమాన్యం చైర్మన్ అంబాదాసు, ప్రిన్సిపాల్ రెహమాన్ ఇరువురు విద్యార్థులను అభినందించారు. పాఠశాలకు ఇరువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకు రావడం ఎంతో ఆనందంగా ఉందని వారు చెప్పారు.



సిద్దిపేట రూరల్ సీఐగా శ్రీను

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్



సిద్దిపేట రూరల్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా శీను బాధ్యతలు చేపట్టారు. సోమవారం సీపీ అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.

గీత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



- ఎంపీపీ గాంధారి లత నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-తొగుట

గీత కార్మిక సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ గాంధారి లత నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాలలో బెల్ట్ షాపులు అధికమవడంతో కల్లు గీత వృత్తి నిర్వీర్యమైందని పేర్కొన్నారు. దీన్ని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి గ్రామాలలో బెల్టు షాపుల ఏరివేతకై చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. నూతన సొసైటీలు టియే ఫ్టీ ల మంజూరు కై సర్కార్ కృతనిచయంతో ఉందన్నారు. ప్రతి 50 సంవత్సరాలు నిండిన అర్హత కలిగిన గీతా కార్మికులకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి అల్వాల కృష్ణా గౌడ్, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మ న్ కురుమ యాదగిరి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాయి కుమార్, ఎంపిడిఓ శ్రీధర్ సీనియర్, అసిస్టెంట్ శ్రీని వాస్ పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ 3న చలో ఢిల్లీ

నవతెలంగాణ-సిద్దిపేట



నూతన జాతీయ విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 3న అఖిల భారత విద్య హక్కుల వేదిక అధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ లో ప్రొటెస్ట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.మహేష్, ఎస్.వి.శ్రీకాంత్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో సంబంధిత కరపత్రాలను వారు అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశాస్త్రీయ భావాలను పాఠ్యపుస్తకాల్లో చొప్పించేందుకు, చరిత్రను వక్రీకరించేలా భాజపా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. దీనిలో భాగంగానే నూతన జాతీయ విద్య విధానం తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని ఆరోపించారు. దీన్ని వ్యతిరేకిస్తూ దేశంలో ఇప్పటికే అనేకమంది విద్యావేత్తలు, మేధావులు ప్రధానికి లేఖలు రాసినట్లు గుర్తుచేశారు. ప్రతిపక్షాలతో, మేధావులతో చర్చించకుండా నేరుగా ఏకపక్షంగా సంస్కరణలు తీసుకురావడం ప్రమాదకరమని అన్నారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు లాంటి రాష్ట్రాలు దీన్ని అమలు చేయమని అయా రాష్ట్రాల అసెంబ్లీలలో తీర్మానాలు చేసుకున్నారని , తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే విధంగ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. ఫిబ్రవరి 3న ఢిల్లీలో నిర్వహించబోయే ప్రొటెస్ట్ మార్చ్ కి వేలాదిగా విద్యార్థులు, యువత, మేధావులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్, విద్యానాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్, పట్టణ అధ్యక్షుడు ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ పదవి రాజకీయ నాయకునికి తొలిమెట్టు

- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మ



152

నవతెలంగాణ-కొండపాక

సర్పంచ్ పదవి ప్రతి రాజకీయ నాయకునికి తొలి మెట్టులాంటిదని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణశర్మ అన్నారు. సోమవారం రోజున కొండపాక మండల ఐఓసీ కేంద్రంలో ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య అధ్యక్షతన నిర్వహించిన సర్పంచ్‌ల వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రగతికి పల్లెలు పట్టుకొమ్మలని తెలిపారు. కొండపాక మండలం గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహించిన గజ్వేల్ నియోజకవర్గం లో ఉండడంతో ఈ మండలానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. గత ప్రభుత్వాల హయంలో గ్రామాలు ఎలా ఉండేవి కెసిఆర్ సీఎం అయిన తర్వాత ఇక్కడి గ్రామాలు ఎలా ఉన్నాయి అనేది చూస్తే చేసిన అభివృద్ధి పనులే ఆదర్శమన్నారు. ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో కేసీఆర్ పల్లెలను తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పల్లె ప్రగతి మిషన్ భగీరథ హరితహారం కార్యక్రమాల ద్వారా సర్పంచులు మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. అంతకుముందు ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవి రవీందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబా, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మహదేవ్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షురాలు చిట్టి మాధురి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, సర్పంచులు జయంతి నరేందర్ కోల శ్రీనివాస్ సంజీవరెడ్డి, వసంత రుషి రవి లింగారావు, మహిపాల్, ఎంపిటిసిలు గురజాడ బాలాజీ మంచాల అనసూయ కనకరాములు, హరిత సంతోష్ రెడ్డి, శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ ఎంపీడీవో రాంరెడ్డి తహసిల్దార్లు శ్రీనివాస్ మల్లికార్జున్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన పలువురు సీఐలు

- అభినందనలు తెలిపిన సీపీ డాక్టర్ బి.అనురాధ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్ద ఎత్తున సీఐలు బదిలీలు అయ్యారు. కొత్తగా వారి స్థానంలో పలువురు ఆయా పోలీస్ స్టేషన్ లలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు సిద్దిపేట సీపీ. డాక్టర్ అనురాధ ను కలిసి పూల మొక్కను అందజేయగా, ఆమె వారిని అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టి సీపీని కలిసిన వారిలో సిద్దిపేట టూ టౌన్ సీఐ బి. ఉపేందర్, రూరల్ సీఐ యం. శ్రీను, త్రీ టౌన్ సీఐ సీ. హెచ్. విద్యాసాగర్, తొగుట సీఐ ఎస్.కె. లతీఫ్ లు ఉన్నారు. సీపీ ని కలవడానికి ముందు సీఐ లు వారి పోలీస్ స్టేషన్ లలో చార్జ్ తీసుకున్నారు.

సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె లతీఫ్

నవతెలంగాణ-తొగుట



తొగుట సిఐగా ఎస్.కె లతీఫ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. నిబంధనకు విరుద్ధంగా ఎవరైనా శాంతి పద్ధతులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పువన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్సు, బైక్‌పై వెళ్లేవారు హెల్మెట్‌ను తప్పనిసరిగా వాడాలని సూచి

బాధ్యతలు స్వీకరించిన చేర్యాల, జహీరాబాద్ సీఐలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల సీఐగా ఎల్.శ్రీను సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. చేర్యాలలో సీఐగా విధులు నిర్వహించిన పి.సత్యనారాయణ రెడ్డి ఐజిపి మల్టి జోన్ 1 హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన సీఐ శ్రీను మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు.శాంతి భద్రతలను కాపాడ డానికి పెద్దపీట వేయడం జరుగుతుందని, సర్కిల్ పరిధిలో ఏదైనా సమ స్య ఉంటే నేరుగా వచ్చి కలవాలని ప్రజలకు సూచించారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.



జహీరాబాద్ : జహీరాబాద్ నూతన సీఐగా కె.రవి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ సీసీఎస్ నుంచి బదిలీపై జహీరాబాద్ సీఐగా వచ్చారు. ఈ మేరకు బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసినట్టు సీఐ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే సహించబోమన్నారు. సామాన్య ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పోలీసులను సంప్రదించాలని.. మధ్యవర్తులను కాదని సూచించారు. జిల్లా కేంద్రంలో కూడా గతంలో వివిధ హోదాల్లో పదవులు నిర్వహించిన రవి జహీరాబాద్ సీఐగా మొదటిసారి బదిలీపై వచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-జోగిపేట

అన్నాసాగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు(మంగళవారం) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు జోగిపేట విద్యుత్ ఏఈ శ్రీనివాస్ సోమవాకం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేయనుండడంతో జోగిపేట్ టౌన్, అన్నసాగర్ గ్రామంలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల గంటలవరకూ సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

ఐదోరోజు తిరుమలకు పాదయాత్ర

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ నుంచి 11మంది బృందం తిరుమలకు చేపట్టిన పాదయాత్ర ఐదోరోజు కొనసాగింది. ఐదోరోజైన సోమ వారం మహబూబ్‌నగర్ జిల్లా బీచుపల్లి నుంచి పాదయాత్ర కొనసాగినట్టు కాటారం చంద్రశేఖర్ తెలిపారు. బొల్లారం మాజీ వార్డు సభ్యులు పెంటారెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాదయాత్ర బృందానికి సంఘీభావం తెలిపారు.

ప్రముఖులకు క్యాలెండర్ అందజేత

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ మండలంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల్ల చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు దిలీప్ కుమార్‌లకు నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను పత్రికా ఖేడ్ ఇన్‌ఛార్జి అరుణ్‌కుమార్ సోమవారం అందజేశారు. అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవతెలంగాణ దినపత్రిక ప్రజా పక్షపాతి అని.. ప్రజల గొంతుకై వార్తలు రాస్తున్నదన్నారు.

మునిపల్లి సర్పంచ్‌కు సన్మానం

నవతెలంగాణ-మునిపల్లి

మండల కేంద్రమైన మునిపల్లి సర్పంచ్, వీరశైవ లింగాయత్ సమాజం నాయకుడు రమేష్‌ను మునిపల్లి గ్రామ వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. వీరశైవ లింగా యత్ సమాజం నూతన సంవత్సరం డైరీని ఆయనకు అందజేసి సన్మానించారు.

సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలం

నవతెలంగాణ-గుమ్మడిదల

గత కొన్నేండ్లుగా నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆరోపించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజాప్రతి నిధులు మాట్లాడుతూ.. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఆయా శాఖల అధికారులకు సమావేశాల్లో ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు ప్రజాప్రతనిధులు ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వసతులను కల్పిస్తూ అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అధికారులు ఇప్పటికైనా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ఎంపీపీ ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేండ్లుగా పూర్తిస్థాయిలో తమ బాధ్యతను నిర్వహించిన ఎంపిటిసి సర్పంచులకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం 6 గ్యారంటీలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందే విధంగా చూడాలని సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా వరుసగా ఈ సమావేశాలకు ఇరిగేషన్ పొల్యూషన్ శాఖల అధికారులు హాజరు కాకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎమ్మార్వో కరుణాకర్ రావు, వైస్ ఎంపీపీ మంజుల వెంకటేష్ గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం ఉంటే గరిష్ఠ వేతనంతో ఉద్యోగం పొందొచ్చు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఆకర్షణీయమైన ప్యాకేజీలతో నుంచి ఉద్యోగాలను పొందాలంటే అందుకు అవసరమైన నైపుణ్యాలను అలవరచుకోవడం ఆవశ్యమని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య స్పష్టీకరించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ (జీసీజీసీ) ఆధ్వర్యంలో 'స్కిల్ బిల్డింగ్ అండ్ కెరీర్ ఫుల్ఫిల్మెంట్' అనే అంశంపై సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరో సెమిస్టర్‌లో ఉన్న విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరిలో ప్రారంభమవుతుందని, అన్ని శిక్షణా తరగతులకు విద్యార్థులంతా క్రమం తప్పకుండా హాజరు కావాలని కోరారు. వచ్చే ఏడాది వందశాతం ప్రాంగణ నియామకాలు సాధించాలనే లక్ష్యంతో తాము ముందుకు సాగుతున్నట్టు చెప్పారు. ఉన్నత చదువులైనా, లేదా ప్రాంగణ నియామకాలైనా, విద్యార్థులకు ఇష్టమైన కెరీర్ మార్గాన్ని ఓ స్పష్టతతో ఎంపిక చేసుకుని, అందుకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ముందుకు సాగాలని సీజీసీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ నాతి వేణుకుమార్ స్పష్టీకరించారు. విద్యార్థి అభిరుచికి అనుగుణంగా తగు మార్గదర్శనం చేసే సిబ్బంది కెరీర్ గైడెన్స్ కేంద్రంలో అందుబాటులో ఉంటారని చెబుతూ, తమ విభాగం నిర్మాణం, బాధ్యతలను వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 66 కంపెనీలు గీతంలో ప్రాంగణ నియామకాలు చేపట్టగా, కేవలం 50 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఎంపిక య్యారని, గరిష్ఠ వార్షిక వేతనాలు ఇవ్వ జూపిన దాదాపు పది-పన్నెండు కంపెనీలకు ఒక్కరు కూడా ఎంపిక కాలేదని ఆయన విచారం వెలిబుచ్చారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా మెరుగైన నైపుణ్యాలను అలవంచుకోవాలని సూచించారు. ప్రతి సెమిస్టర్‌లో 30 గంటల కెరీర్ గైడెన్స్ శిక్షణ ఉంటుందని, దీనికి అదనంగా 6, 7 సెమిస్టర్లలో 30 గంటల ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ప్రతిభకరబరచిన 600 నుందిని ప్రొడక్ట్ బేస్డ్ కంపెనీలు, మిగిలిన వారు సర్వీస్ బేస్డ్ కంపెనీలలో ఉద్యోగాలు పొందేలా తర్ఫీదు ఇస్తామని డిప్యూటీ డైరెక్టర్ (నైపుణ్యాభివృద్ధి) డాక్టర్ సురేష్, వివరించారు. ఏయే మాడ్యూల్లో ఎటువంటి శిక్షణ ఇస్తారో విడమరిచి చెప్పారు. గీతం వెబ్‌సైట్ ద్వారా ప్రాంగణ నియామకాల కోసం పేర్లు నమోదు చేసుకోవడం, ఆన్‌లైన్ రుసుం చెల్లించే విధానాలనుశిక్షణాధికారి సంతోష్‌కుమార్ తెలిపారు.

పైసలిస్తేనే ఫైళ్లు ముందుకు!

తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల తీరుపై ప్రజల అసహనం

నవతెలంగాణ-వట్‌పల్లి




వినోద్

వట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వసూళ్లకు నిలయంగా మారిందని.. పైసల్ ఇవ్వనిదే ఫైళ్ళకు మోక్షం లభించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డబ్బులు ఇస్తేనే కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను అప్రూవల్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గత ప్రభుత్వం వీఆర్ఏలకు పదోన్నతి కల్పించి.. సీని యర్, జూనియర్ అసిస్టెంట్లుగా నియామక పత్రాలను అందజేసింది. దాంతో ప్రస్తుతం తహసీల్దార్ కార్యాలయంలో ఎనిమిది మంది ఆఫీసర్లు ఉద్యోగాలు చేస్తున్నారు. అయివే వివిధ పనులు నిమిత్తం కార్యాలయానికి వస్తున్న వారిని డబ్బుల కోసం సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమ వారం బూత్యార్ గ్రామానికి చెందిన వినోద్ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం తహసీల్దార్ కార్యాల యానికి వెళ్లగా.. అక్కడ ఉన్న జూనియర్ అసిస్టెంట్ సర్వర్ రావడం లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చిందని వినోద్ ఆరోపించాడు. అంతేకాకుండా తాను గత వారం రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతు న్నా.. ఏదో ఒక కారణం చెప్పి పంపిస్తున్నారని ఆవేదన వ్య క్తం చేశాడు. అయితే మీ సేవలో దరఖాస్తు చేసుకున్న స్లిప్పు లను కూడా చూయించినప్పటికీ.. తన పట్ల దురు సుగా ప్రదర్శించినట్టు వినోద్ చెప్పాడు. అలాగే తాను ఇచ్చిన స్లిప్పులు కూడా చించివేతకు గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న సదరు జూని యర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు.



పంచాయతీ పాలకవర్గానికి సన్మానం

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఈనెల 31తో సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందున మామిడ్గి గ్రామంలో సర్పంచ్ చంద్రప్ప, ఉపసర్పంచ్ శరణయ స్వామి, వార్డు మెంబర్‌తో సహా పాలకవర్గాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించి.. వీడ్కోలు పలికారు. మామిడ్గి గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసి.. గ్రామానికి చేసిన పనులే సర్పంచ్‌కు ఎల్లప్పుడు గుర్తింపునిస్తాయని మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు జగనాథ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రప్ప, ఉపసర్పంచ్ శరణయ్య స్వామి, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, ఎంపీఓ సురేష్, పంచాయతీ సెక్రటరీ గౌసొద్దిన్, ఫీల్డ్ అసిస్టెంట్ల అధ్యక్షుడు జగనాథ్‌రెడ్డి,నాయకులు తుక్కారెడ్డి, మాణిక్ రెడ్డి, ఎల్లారెడ్డి, అంగన్వాడి టీచర్లు, పారిశుధ్య కార్మికులు, నాగేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సందల్ ఉత్సవంలో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని బీసీ కాలనీ, బీరప్ప బస్తీల్లో హజ్రత్ సయ్యద్ సహా గోరేబాబా దర్గా, సందల్లో మైనార్టీ సోదరులు నిర్వహించిన ఉత్సవంలో బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాదర్ సమర్పించి మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల అభివృద్ధికి గత ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ విశేషంగా కృషి చేశారన్నారు. దర్గా అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తాన న్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ: సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు కౌన్సిలర్ చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు రవూఫ్, అయూబ్, ఆజామ్, ఖాసీం, షాధాబ్, అక్కు, షాను, భాస్కర్, బీరప్ప, సత్యనారాయణ, నాగరాజు, శైలేష్, సాయి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారంపై చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన

నవతెలంగాణ-గుమ్మడిదల

అంగన్వాడీ కేంద్రాల్లో ఇస్తున్న పౌష్టికాహారంతో 'పిల్లల ఎదుగుదల'పై ప్రతినెలా తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని కానుకుంట అంగన్వాడీ టీచర్ భూలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించి భూలక్ష్మి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారంతో ఎప్పటికప్పుడు ఎదుగుదల తదితర అంశాలపై తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రాలలో ఇస్తున్న పౌష్టిక ఆహారంతో చాలా మంది పిల్లల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

శతావధానంలో పాల్గొనడం హర్షించదగ్గ విషయం

నవతెలంగాణ-తొగుట



శతావధానంలో పాల్గొనడం హర్షించదగ్గ విషయమని బండకాడి అంజయ్య గౌడ్ అన్నారు. ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని దర్శనమ్ మాసపత్రిక యాజమాన్యం శ్రీ మరుమాముల దత్తాత్రేయశర్మ, వేంకటరమణశర్మ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్‌లో త్రిభాషా మహాసహస్రావధాని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ శతావధానంలో పాల్గొన్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఒక సెషన్స్‌కు అధ్యక్షుడుగాను, సమస్యా ప్రాశ్నికునిగా పాల్గొన్నందుకు సత్కారించారని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం నూతనంగా ఏర్పాటు అయిన సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో జన్మించడం తనకు సంతోకరంగా ఉందన్నారు. బండకాడి బాగమ్మ నర్సాగౌడ్ ప్రథమ సంతనగా జన్మించి ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇలాంటి విజయాలు సాధించడం తనకు మరింత సంతోషంగా ఉందన్నారు.